RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in



15 ఏప్రిల్ 2025 మంగళవారం | హైదరాబాద్ | పేజీలు:12 | వెల రూ. 2.00 | సంపుటి:20 | సంచిక:270





**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** సామాజిక న్యాయం కోసం అందరికీ సమాన అవకాశాలను కల్పించాలన్న లక్ష్యంతో, డా. బీఆర్ అంబేద్కర్ గారి జయంతి నాడు ప్రజా ప్రభుత్వం ఎస్సీ ఉపకులాల వర్గీకరణ గెజిట్ నోటిఫికేషన్‌ను విడుదల చేసింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కి మంత్రివర్గ ఉపసంఘం జీవో తొలి కాపీని అందజేసింది.డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , దామోదర రాజనర్సింహ , పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాసరెడ్డి గారు, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి , ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షులు జి. చిన్నారెడ్డి , ఏకసభ్య కమిషన్ చైర్మన్ జస్టిస్ షమీమ్ అఖ్తర్ , ఎంపీలు అనిల్ కుమార్ యాదవ్ , పోరిక బలరాం నాయక్ , ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## 765 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభించిన

## ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 : 765** కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభించిన ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుర్శిల శ్రీధర్ బాబు, మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ సార్ రావు,ఖానాపూర్ ఎమ్మెల్యే హెడ్మ బొజ్జు,గిరిజన సంక్షేమ శాఖా కార్పొరేట్ చైర్మన్ కోట్నాక్ తిరుపతి, ప్రారంభించారు.సోమవారం మంచిర్యాల ఐబీ స్థలంలో నిర్మిస్తున్న మాతా,శిశు, సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క,మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు సందర్శించారు.అంబెడ్కర్ విగ్రహం ఆవిష్కరణ అనంతరం పక్కనే మాతా శిశు ఆసుపత్రి నిర్మాణం పనులను పరిశీలించారు. ఆసుపత్రి ఎలా ఉండబోతోందో ఎమ్మెల్యే మంత్రులకు వివరించారు. మాతా శిశు ఆసుపత్రి గోదావరి సమీపాన కట్టవద్దని కోరినా గత పాలకులు వినిపించుకోలేదని భట్టి అన్నారు.పాదయాత్ర సందర్భంగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే ఐబీ స్తలంలో మాతా శిశు ఆసుపత్రి నిర్మిస్తామని హామీ ఇచ్చామని అనుకున్నట్లే నిర్మాణం ప్రారంభించామని తెలిపారు.ఏడాదిలోపు అనేక అభివృద్ధి,సంక్షేమ పథకాలను అమలు చేసి ప్రజాపాలనను తీసుకువచ్చామని మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు.మంచిర్యాల లో ఐటీ పార్కు కు నిధులు కేటాయిస్తామని చెప్పారు. మంచిర్యాల ను పారిశ్రామికంగా అభివృద్ధి చేసి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పాల్గొనగా,డీసీసీ అధ్యక్షురాలు సురేఖ అధ్యక్షత వహించారు.

ప్రాణ హిత,చేవెళ్ల నీటి ప్రాజెక్టు నిర్మాణం చేసి సాగునీరు, తాగునీరు అందిస్తామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.సోమవారం మంచిర్యాల వచ్చిన భట్టి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం హైస్కూల్ మైదానంలో ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నారు. టీఆరెస్ ప్రభుత్వం అర్ధాంతరంగా నిలిపివేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తామని భరోసాను ఇచ్చారు.మంచిర్యాల నియోజకవర్గంపై తనకు ఎంతో మమకారం ఉందని తన నియోజకవర్గము మధిర ఎంతో ఈ సెగ్మెంట్ అంతే ఇస్తామన్నారు.ప్రేమ్ సాగర్ రావుతో ఉన్న సాన్నిహిత్యంతో అభివృద్ధి కి తప్పకుండా సహకరిస్తామని అన్నారు.765 కోట్లతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం, అభినందనీయమని కొనియాడారు.మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేసిన సంచలన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో ప్రకంపనలు సృష్టించాయి.సోమవారం హైస్కూల్ గ్రౌండ్ లో ఏర్పాటు చేసిన సభలో ఉప ముఖ్యమంత్రి భట్టి,శ్రీధర్ బాబు సమక్షంలో మంత్రి పదవి తన కాకుండా పార్టీ ఫిరాయింపు వలస వాదులకు ఇస్తే ఉమ్మడి ప్రజల గొంతుకోసినట్లేనని అన్నారు.మంచిర్యాల పోరాటాలగడ్డ అన్యాయం జరిగితే ఉద్యమిస్తారని అన్నారు.బీజేపీ,బీఆర్ఎస్ పార్టీల చుట్టూ తిరిగిన వారిని అందలం ఎక్కించవద్దని కోరారు. అన్యాయం జరిగితే దేనికైనా సిద్ధమేనని స్పష్టం చేశారు.అంబెడ్కర్ జయంతి పురస్కరించుకుని నూతనంగా ఏర్పాటు చేసిన అంబెడ్కర్ విగ్రహాన్ని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆవిష్కరించారు. సోమవారం మధ్యాహ్నం మంచిర్యాల వచ్చిన భట్టి సహచర మంత్రి శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఖానాపూర్ ఎమ్మెల్యే హెడ్మా బొజ్జులతో కలిసి విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం భట్టి,శ్రీధర్ బాబు,ఎమ్మెల్యే,డీసీపీ భాస్కర్ అంబెడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి అంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో,డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ కాంగ్రెస్ శ్రేణులు,దళిత సంఘాల సభ్యులు పాల్గొన్నారు. అంతకు ముందు హైదరాబాద్ నుంచి కలెక్టర్ కార్యాలయం సమీపంలో హెలికాప్టర్ లో వచ్చిన భట్టి,శ్రీధర్ బాబులకు కలెక్టర్ కుమార్ దీపక్ ఎమ్మెల్యే స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో రాజీవ్ గాంధీ పంచాయతీ రాజ్ జిల్లా శాఖ అధ్యక్షుడు గడ్డం త్రిమూర్తి టి.పి.సి.సి,జనరల్ సెక్రటరీ చిట్ల సత్యనారాయణ,మంచిర్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి,పట్టణ అధ్యక్షుడు తుమ్మల నరేష్,లక్షెట్టిపేట పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్,మండల అధ్యక్షుడు పింగళి రమేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు నలిమేల రాజు,మాజీ బ్లాక్ కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం,మాజీ ఎంపిపి గడ్డ శ్రీనివాస్,మాజీ ఎంపీటీసీ మాజీ సర్పంచ్ లు, వార్డ్ మెంబర్,మాజీ కౌన్సిలర్స్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క



వార్తా 2 లో

## కంచ గచ్చిబౌలి భూములపై స్పందించిన ప్రధాని మోదీ..

## కాంగ్రెస్ ప్రభుత్వ తీరుపై ఫైర్!



హైదరాబాద్‌లోని కంచె గచ్చిబౌలి భూముల వ్యవహారంపై ప్రధాని నరేంద్రమోదీ స్పందించారు. ప్రకృతిని నాశనం చేస్తూ, వన్యప్రాణులకు హానీ చేయడం ఇదే కాంగ్రెస్ పాలనగా మారిందని మండిపడ్డారు. హరియాణాలోని యమునా నగర్‌లో 800 మెగావాట్ల అధునాతన థర్మల్ పవర్ ప్లాంట్ ఏర్పాటు కోసం ఆయన సోమవారం నాడు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు.2014 కంటే ముందు కాంగ్రెస్ పాలనను మనం అస్సలు మరిచిపోకూడదని మోదీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు దేశం మొత్తాన్ని అంధకారంలోకి నెట్టేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఇప్పటికీ అవే పరిస్థితులు ఉన్నాయని మండిపడ్డారు. రాజకీయాలు అనేవి తమకు అధికారం కోసం కాదని.. ప్రజలకు సేవ చేయడానికి ఒక మాధ్యమం మాత్రమేనని పేర్కొన్నారు. అదే కాంగ్రెస్ ప్రభుత్వానికి అలా కాదని అన్నారు. ఒకసారి కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను గమనిస్తే ఆ విషయం స్పష్టమవుతుందని చెప్పారు. కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుందని ప్రధాని మోదీ ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న హిమాచల్ ప్రదేశ్‌లో ఇప్పటికే అన్ని పనులు నిలిచిపోయాయని తెలిపారు. కర్ణాటకలో అయితే ప్రతిదీ ఖరీదైనదిగా మారిపోయిందని అన్నారు. అవినీతిలో కర్ణాటకను దేశంలోనే నంబర్‌వన్‌గా మార్చారని ఆరోపించారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి సన్నిహితులే స్వయంగా చెబుతున్నారని తెలిపారు.ఇక గ్యారంటీలో పేరుతో తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేసిందని ప్రధాని మోదీ విమర్శించారు. హామీల అమలును వదిలేసి, అడవులపై బుల్డోజర్లను నడిపించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం బిజీగా ఉందని మండిపడ్డారు. ప్రకృతిని ధ్వంసం చేసి వన్యప్రాణులను చంపుతున్నారని ఆగ్రహం వ్యక్తంచేశారు. మేం పర్యావరణాన్ని కాపాడుతుంటే, వాళ్లు అటవీ సంపదను సర్వనాశనం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## భారతరత్న బి.ఆర్ అంబేద్కర్ అందరివారు



వార్తా 2 లో



## ప్రభుత్వ దావకానాల్లో వేసవిలో సమస్యలు ఉత్పన్నం కావద్దు



వార్తా 2 లో

ప్రజాబలం

15 ఏప్రిల్ 2025 మంగళవారం

# ముర్షిదాబాద్‌లో ఏం జరుగుతోంది

వక్ఫ్ (సవరణ) చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిరసనలు వెల్లువెత్తాయి. సెంట్రల్ బెంగాల్ జిల్లా అయిన ముర్షిదాబాద్‌లో పరిస్థితులు అదుపు తప్పాయి. ఈ హింసాత్మక ఘటనలో ముగ్గురు మరణించారు.మరణించిన వారిని ఏజాజ్ అహ్మద్ (17), హర్‌గోవింద్ దాస్ (65), చందన్ దాస్(35)గా గుర్తించినట్లు రాష్ట్ర ప్రభుత్వ వర్గాలు చెప్పాయి.హర్‌గోవింద్, చందన్‌లు తండ్రీకొడుకులని.. వీరు మేకల వ్యాపారం చేస్తూ చాలీచాలని సంపాదనతో జీవిస్తున్నారని పొరుగింటి వారు చెప్పారు.ఈ హింసాత్మక ఘర్షణల్లో పలువురికి గాయాలయ్యాయి. ఇప్పటి వరకు 150 మందిని పైగా అరెస్ట్ చేసినట్లు సీనియర్ పోలీసు అధికారి చెప్పినట్లు వార్తా సంస్థ పీటీఐ రిపోర్టు చేసింది.ప్రజలు శాంతియుతంగా ఉండాలంటూ పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కోరారు. "రాజకీయ ప్రయోజనాల కోసం అల్లర్లను ప్రేరేపించవద్దు" అని తన ఎక్స్ హ్యాండిల్‌లో అభ్యర్థించారు.ఈ హింసాత్మక ఘర్షణల తర్వాత, రాజకీయ ప్రయోజనాల కోసం కొన్ని పార్టీలు మతాన్ని దుర్వినియోగం చేస్తున్నాయని అధికార తృణమూల్ కాంగ్రెస్ (టీఎంసీ) ఆరోపించింది.సుమారు 26 వేల మంది స్కూల్ టీచర్లు తమ ఉద్యోగాలను పోగొట్టుకున్న విషయం నుంచి ప్రజల దృష్టి మళ్లించి, ఓటు బ్యాంకును పొందేందుకు టీఎంసీనే ఈ హింసను ప్రేరేపిస్తుందని ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ప్రత్యారోపణ చేసింది.బెంగాల్‌లో వక్ఫ్ చట్టాన్ని అమలు చేయబోమని ముఖ్యమంత్రి మమతా బెనర్జీ చెప్పారు.రాష్ట్రానికి తక్షణమే కేంద్ర భద్రత బలగాలను పంపించాలని కోల్‌కతా హైకోర్టు ఆదేశించింది.జిల్లాకు కేంద్ర భద్రతా బలగాలను పంపించాలని కోరుతూ పశ్చిమ బెంగాల్ ప్రతిపక్ష నేత సువేందు అధికారి వేసిన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు ఈ ఆదేశాలను జారీ చేసింది.బెంగాల్ ఉన్నతాధికారులతో కేంద్ర హోం శాఖ కార్యదర్శి మాట్లాడినట్లు వార్తా సంస్థ ఏఎన్ఐ రిపోర్టు చేసింది. అవసరమైన సాయమంతా అందిస్తామని హోం శాఖ కార్యదర్శి తెలిపినట్లు పేర్కొంది.ముర్షిదాబాద్‌లోనే 300 మంది బీఎస్ఎఫ్ సిబ్బంది అందుబాటులో ఉన్నట్లు హోం శాఖ కార్యదర్శి చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వ అభ్యర్థన మేరకు అదనంగా బలగాలను అక్కడకు పంపించినట్లు తెలిపారు.వక్ఫ్ సవరణ చట్టానికి వ్యతిరేకంగా ముర్షిదాబాద్ వ్యాప్తంగా నిరసనలు వ్యక్తమయ్యాయి.ఉత్తర బెంగాల్‌ను దక్షిణ బెంగాల్‌తో అనుసంధానించే జాతీయ రహదారి 12పై ఉన్న సజూర్ మోర్ ప్రాంతంలో, ధులియాన్ మున్సిపాలిటీకి చెందిన జఫ్రాబాద్ పట్టణంలో నెలకొన్న హింసాత్మక ఘర్షణల్లో ముగ్గురు చనిపోయారు.ఈ రెండు ప్రాంతాలు బంగ్లాదేశ్ సరిహద్దులో ముర్షిదాబాద్ జంగీపూర్ సబ్‌డివిజన్‌లో ఉన్నాయి."17 ఏళ్ల ఏజాజ్ అహ్మద్‌కు సజూర్ మోర్‌లో బుల్లెట్ తగిలింది. వెంటనే జిల్లా ఆస్పత్రికి తరలించారు. అహ్మద్ చనిపోయారు." అని బెంగాలీ వార్తా పత్రికకు ముర్షిదాబాద్‌కు చెందిన ఒక సీనియర్ జర్నలిస్ట్ చెప్పారు."శనివారం ఉదయం జఫ్రాబాద్‌లో తండ్రి, కొడుకు మృతదేహాలను గుర్తించారు. వారి శరీరాలపై గాయాల గుర్తులు ఉన్నాయి. ఈ గుర్తులు బట్టి వారు హత్యకు గురైనట్లు తెలుస్తోంది" అని తెలిపారు.అహ్మద్‌ను ఎవరు చంపారో ఇప్పటి వరకు పోలీసులు ధ్రువీకరించలేదు. దాస్ కుటుంబ సభ్యుల మరణంపైనా రకరకాల కథనాలు వస్తున్నాయి.స్వీట్ల తయారీదారు హేమంత్ దాస్ ఢిల్లీలో ఉంటుంటారు. ఇది జఫ్రాబాద్‌కు పక్కనే ఉంటుంది. తాను హర్‌గోవింద్ దాస్ ఇంటికి వెళ్లినట్లు హేమంత్ దాస్ చెప్పారు.తండ్రీకొడుకులను ఎందుకు హత్య చేశారో తెలియడం లేదని హేమంత్ దాస్ ఫోన్‌లో ఒక జర్నలిస్టుతో చెప్పారు." వారిది (దాస్ కుటుంబం) మేకల వ్యాపారం చేసే చిన్న కుటుంబం. ఎందుకు వారిని లక్ష్యంగా చేసుకున్నారో నాకు తెలియడం లేదు" అని హేమంత్ దాస్ అన్నారు.తొలుత రాళ్లు రువ్వారు. ఆ తర్వాత వారి ఇంటిపై కొందరు వ్యక్తులతో ఉన్న గుంపు దాడి చేసింది. వారిని దోచుకునేందుకు ప్రయత్నించింది. దాస్ కుటుంబం ప్రతిఘటించినప్పుడు, ఆ గుంపు వారిని కొట్టి చంపేసింది" అని హేమంత్ దాస్ చెప్పారు.రెండు వర్గాల మధ్య ఘర్షణల్లో తండ్రి, కొడుకు చనిపోయారని మరో స్థానిక జర్నలిస్టు చెబుతున్నారు.ప్రార్థనల తర్వాత నిరసనలు పెద్దఎత్తున జరిగినప్పటికీ ప్రశాంతంగానే సాగాయి. జాతీయ రహదారి వైపు దాక్ బంగ్లా మోర్ వైపుగా యాంటీ-వక్ఫ్ ర్యాలీలు కొనసాగాయి. హిందువులు ఎక్కువగా ఉండే ఘోష్ పారాను దాటుతున్నప్పుడు ర్యాలీల్లో ఒకదానిలో చిన్నపాటి గొడవ జరిగింది.మొదట రాళ్లను ఎవరు విసిరారనే దానిపై వర్గాలు పరస్పరం ఆరోపించుకున్నాయి. జాతీయ రహదారిపై ఉన్న నిరసనకారులకు ఈ విషయం తెలియగానే, అల్లర్లు జరిగాయి. దుకాణాలను ధ్వంసం చేశారు." అని ఆయన చెప్పారు.ఘర్షణలలో చాలా వాహనాలు మంటల్లో కాలిపోయాయి. ఆస్తుల ధ్వంసమయ్యాయి. రతన్‌పూర్‌లోని ఆలయం, శివమందిర్ ప్రాంతంలోని మసీదును లక్ష్యంగా చేసుకుని ఈ అల్లర్లు జరిగాయి.జఫ్రాబాద్‌లో ఘర్షణలు నెలకొనడం దురదృష్టకరం. ఎందుకంటే, హిందువులు, ముస్లింలు ఇక్కడ ఎప్పుడూ శాంతియుతంగా జీవిస్తుంటారు. ఈ ఘర్షణల నుంచి ఆలయాన్ని రక్షించేందుకు రతన్‌పూర్‌లో శాంతి సమావేశాన్ని రెండు వర్గాల ప్రతినిధులు నిర్వహించారు" అని ఒక టీచర్ తెలిపారు. 2011 జనగణన ప్రకారం, ముర్షిదాబాద్‌లో 66 శాతానికి పైగా ముస్లిం జనాభా. తాజాగా జరిగిన అన్ని ఎన్నికల్లో దాదాపు ప్రతి సీటును తృణమూల్ కాంగ్రెస్ చేజిక్కించుకుంది.ముర్షిదాబాద్‌లో ఉన్న ముగ్గురు ఎంపీలు కూడా అధికార పార్టీకి చెందినవారే. రాష్ట్ర అసెంబ్లీలో ముర్షిదాబాద్ నుంచి 22 సభ్యులు ఉండగా అందులో 20 మంది టీఎంసీకి చెందినవారే.ఉత్తర ముర్షిదాబాద్ ప్రాంతంలో ఈ హింసాత్మక ఘర్షణలు జరిగాయి. ఈ ప్రాంతానికి చెందిన ఎమ్మెల్యేలందరూ తృణమూల్ కాంగ్రెస్‌వారే. అంతేకాక, మొత్తం 8 మున్సిపాలిటీల్లో ఏడు ఈ పార్టీ నియంత్రణలో ఉన్నాయి. బీజేపీ ఉనికినే లేకుండా ఇంత ఎక్కువ మెజార్టీతో టీఎంసీ ఉన్నప్పటికీ, పరిస్థితి ఎలా అదుపు తప్పింది? అనేది ప్రస్తుతం మనం అడగాల్సిన ప్రశ్న" అని ముర్షిదాబాద్‌కు చెందిన సీనియర్ జర్నలిస్టు అన్నారు."ఎందుకంటే, దుకాణాలను తగలబెట్టేటప్పుడు పోలీసులు చర్యలు తీసుకునేందుకు నిరాకరించారు. వారికి సమాచారం అందిన వెంటనే చర్యలు తీసుకోవడానికి స్థానిక అధికారులు నిరాకరించడంతోనే ఇలా జరిగిందని నాకు తెలిసింది." అని తెలిపారు.

## భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలి సీఎం రేవంత్‌రెడ్డి



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:**రైతుల భూ సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా ఎంతో అధ్యయనంతో తీసుకొచ్చిన భూ భారతి చట్టాన్ని క్షేత్ర స్థాయికి సమర్థంగా తీసుకెళ్లాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి జిల్లా కలెక్టర్లకు నిర్దేశించారు. ఈ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ప్రతి మండలంలో సదస్సు నిర్వహించాలని, ప్రతి కలెక్టర్ మండల స్థాయి సదస్సులకు హాజరై అక్కడ రైతులు, ప్రజలు లేవనెత్తే సందేహాలకు వారికి అర్థమయ్యే భాషలో వివరించి పరిష్కారం చూపాలని చెప్పారు.హైదరాబాద్‌లోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలోకలెక్టర్లతో నిర్వహించిన సమావేశం లో భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లు , వేసవి తాగు నీటి ప్రణాళికలపై ముఖ్యమంత్రిదిశానిర్దేశం చేశారు.

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క , మంత్రివర్గ సహచరులు, ప్రభుత్వ సలహాదారులు, ఆయా శాఖల ఉన్నతాధికారులు, జిల్లాల కలెక్టర్లు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

భూ భారతి, ఇందిరమ్మ ఇండ్లను తాము ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని, ఈ రెండింటిని క్షేత్ర స్థాయికి తీసుకెళ్లడంలో కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి చెప్పారు.

భూ భారతి చట్టాన్ని కలెక్టర్లు సమగ్రంగా అధ్యయనం చేయాలని, గతంలో రెవెన్యూ సమస్యల పరిష్కారాన్ని పట్టించుకోకుండా రైతులను న్యాయస్థానాలకు పంపారని, భూభారతి చట్టంలో రెవెన్యూ యంత్రాగమే ఆయా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందని, అప్పీల్ వ్యవస్థ ఉన్న విషయాన్ని రైతులు, ప్రజలకు వెల్లడించాలని తెలిపారు.

భూ భారతి పైలెట్ ప్రాజెక్టు సదస్సులను నారాయణపేట జిల్లా మద్దూర్, ఖమ్మం జిల్లా నేలకొండపల్లి, కామారెడ్డి జిల్లా లింగంపేట, ములుగు జిల్లా వెంకటాపూర్ మండలాల్లో నిర్వహిస్తారని, ఆయా మండల కేంద్రాల్లో సదస్సులకు కలెక్టర్లు కచ్చితంగా హాజరుకావాలని, ఆయా మండలాల్లో ప్రతి గ్రామంలో రెవెన్యూ సిబ్బందితో సదస్సులు నిర్వహించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఆయా సదస్సులకు రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గారు, ఇతర మంత్రులు హాజరువుతారని తెలిపారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్నందున గ్రామ స్థాయిలో ఇందిరమ్మ ఇండ్ల కమిటీలు ఆమోదం పొందిన జాబితాను మండల స్థాయి కమిటీలు పరిశీలించాలని సీఎం సూచించారు. ఆ కమిటీల పరిశీలన అనంతరం జిల్లా ఇన్‌ఛార్జి మంత్రికి పంపాలని.. జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆమోదించాకే ఇండ్ల జాబితా ఖరారవుతుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఈ వ్యవహారం సక్రమ పర్యవేక్షణకు ప్రతి నియోజకవర్గానికి ప్రత్యేక అధికారిని నియమించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ని ఆదేశించారు. ఈ ప్రత్యేకాధికారి ఇందిరమ్మ కమిటీలు, మండల కమిటీలు, కలెక్టర్లు, ఇన్‌ఛార్జి మంత్రి మధ్య సమన్వయకర్తగా ఉంటారని చెప్పారు.

వేసవి కాలంలో ఎక్కడా తాగు నీటి సమస్య తలెత్తకుండా కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ చూపాలని ముఖ్యమంత్రి సూచించారు. తాగునీటి సరఫరా విషయంలో నీటి పారుదల శాఖ, తాగు నీటి సరఫరా శాఖ, విద్యుత్ శాఖ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రతి గ్రామంలో తాగునీటి వనరులు, సరఫరాపై పర్యవేక్షించాలని చెప్పారు.

# ప్రభుత్వ దావకానాల్లో వేసవిలో సమస్యలు ఉత్పన్నం కావద్దు

### తాగునీటి సౌకర్యం తాగునీటి సమస్యపై మంత్రి సమీక్ష
### వడదెబ్బ నివారణ చర్యలు తీసుకోవాలి మంత్రి దామోదర
### ఇతర అంశాలపై ఉన్నతాధికారులతో దామోదర రాజనర్సింహ సమీక్ష( వీడియో కాన్ఫరెన్స్)

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా, ప్రభుత్వ దావకానాల్లో తాగునీటి సౌకర్యం అవసరమైన చోట ఫ్యాన్లు, కూలర్లు ఏర్పాటు, అగ్ని ప్రమాదాల నివారణకు ముందస్తు చర్యలు, వడదెబ్బ బాధితులకు చికిత్స అందించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు, ఇతర అంశాలపైఉన్నతాధికారులతో, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ, వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు, రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ హాస్పిటల్స్ లో, అవుట్ పేషెంట్లు, ఇన్ పేషెంట్లు,వారి అటెండెంట్లకు హాస్పటల్ సిబ్బందికి, తాగునీరు అందుబాటులో ఉంచాలని, ఉన్నత అధికారులకు మంత్రి ఆదేశించారు, పెద్ద హాస్పిటల్స్ లో ప్రతి బ్లాక్ ప్రతి ఫ్లోర్ లో డ్రింకింగ్ వాటర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఉష్ణోగ్రతలు పెరిగిపోతున్నందున, ఉక్కపోత సమస్య ఎక్కువ అవుతున్నదని, ఈ నేపథ్యంలో అవుట్ పేషెంట్లకు ఇన్ పేషెంట్లకు హాస్పటల్ సిబ్బందికి డాక్టర్లకు ఇబ్బందికలగకుండాచూసుకోవాలని అన్నారు, అవసరమైన చోట ఫ్యాన్లు కూలర్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు, ఐసీయులు అవసరమైన ఇతర వార్డుల్లో ఏసీలు సక్రమంగా పనిచేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఫ్యాన్లు కూలర్లు ఏసీలు రిపేర్లు ఉంటే వెంటనే రిపేరు చేయించాలని ఆదేశించారు, అవసరమైతే దాతల సహకారం తీసుకోవాలన్నారు, వేసవిలో అగ్నిప్రమాదాలు జరిగే ముప్పు ఎక్కువగా ఉంటుందని అధికారులను మంత్రి అప్రమత్తం చేశారు, అన్ని హాస్పిటల్స్ లో అగ్ని ప్రమాదాలకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు, షార్ట్ సర్క్యూట్లు వల్లే అగ్ని ప్రమాదాలకు ఆస్కారం ఉంటుందని, ఈ నేపథ్యంలో అన్ని హాస్పిటల్స్ లో పవర్ కేబుల్స్ ను వెంటనే చెక్ చేయించాలని మంత్రి ఆదేశించారు, అవసరమైన చోట పాత వైర్ల స్థానంలో కొత్త వైరింగ్ చేయించాలని, సూచించారు హాస్పిటల్ లోపల బయట గుట్కా నమలటం, స్మోకింగ్ డ్రింకింగ్ వంటి చర్యలను, ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించొద్దని, ప్రతి హాస్పిటల్లోనూ ఫైర్ అలారం, స్మోక్ డిటెక్టర్స్, ఉన్నాయా లేదా పరిశీలించాలన్నారు, మంటలను ఆర్పే యంత్రాలు సరిపడా ఉన్నాయో లేవో చూడాలని, వాటి తుది గడువు తేదీలను సైతం చెక్ చేయాలని, ఆదేశించారు, అలాగే మంటలను ఆర్పే యంత్రాల వినియోగంపై, ఆసుపత్రి సిబ్బంది, సెక్యూరిటీ కి శిక్షణ ఇవ్వాలని, ఉన్నత అధికారులకు మంత్రి సూచించారు, ఫైర్ సేఫ్టీ షార్ట్ సర్క్యూట్ కు సంబంధించిన చేయాల్సిన చేయకూడని పనుల గురించి, సైన్ బోర్డులు ఏర్పాటు చేయాలని అన్నారు, అవసరమైతే వడదెబ్బ బాధితుల కోసం హెల్ప్ లైన్ నెంబర్ ఏర్పాటు చేసుకోవాలని అన్నారు, వేసవికాలంలో గాలి దుమారాలు ఈదురు గాలులు అకాల వర్షాల వలన, విద్యుత్ సరఫరాలో ఆటంకం ఏర్పడే ప్రమాదం ఉంటుందని ఇలాంటి సమయాల్లో పేషంట్లకు ఇబ్బంది కలగకుండా, వెంటనే జనరేటర్ ఆన్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు, ఎండలుముదురుతున్నందున,ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ప్రజలకు మంత్రి పిలుపునిచ్చారు....

# భారతరత్న బీ.ఆర్ అంబేద్కర్ అందరివారు

### ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్
### సిరిసిల్ల అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా జయంతి వేడుకలు
### నివాళులర్పించిన ప్రభుత్వ విప్, కలెక్టర్ ఎస్పీ, ప్రజా ప్రతినిధులు

**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -14 (ప్రజా బలం ప్రతినిధి)**భారత రాజ్యాంగ నిర్మాత , భారతరత్న బీఆర్ అంబేద్కర్ అందరివారని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. ఎస్సీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న అంబేద్కర్ డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు సోమవారం నిర్వహించగా ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బి గితే, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల మార్కెట్ కమిటీ చైర్పర్సన్ స్వరూప తదితరులు హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి, కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడారు. దేశంలోని ప్రతి గ్రామం, పట్టణంలోనే కాకుండా పలు దేశాల్లో అంబేద్కర్ జయంతి వేడుకలు నిర్వహించడం గర్వకారణం అని పేర్కొన్నారు. అంబేద్కర్ ఆశయ సాధనకు అందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఆయన స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లో ఈ స్థాయికి ఎదిగానని వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళ్తుందని తెలిపారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లు రాష్ట్ర శాసనసభ ఆమోదించిందని, రాష్ట్ర శాసనసభలో బీసీ బిల్లును బీసీ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రవేశపెట్టారని, దానిని బలపరిచే అవకాశం బీసీ బిడ్డగా తనకు రావడం మర్చిపోలేని మంచి అనుభూతి అని గుర్తు చేశారు. ఎస్సీ వర్గీకరణ కూడా అమలు కానుందని వెల్లడించారు. సిరిసిల్ల నియోజకవర్గంలో ఎస్సీ స్టడీ సర్కిల్ నిర్మాణానికి ఒక ఎకరం భూమి, నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. జిల్లాలోని ఎస్సీల సమస్యలను పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని సంఘాల నాయకులకు సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం దాదాపు రూ.20 వేల కోట్ల రుణమాఫీ చేసిందని, అర్హులైన ప్రతి ఇంటికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్తు అందిస్తుందని, మహిళలందరికీ ఉచితంగా బస్సు సేవలు అందిస్తుందని, పేద ధనిక తేడా లేకుండా అందరూ సన్న బియ్యం తినాలని మహోన్నత ఉద్దేశంతో పథకాన్ని అమలు చేస్తుందని ఇంకా ఎన్నో సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. నేత కార్మికుల బకాయిలను రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిందని, రూ. 50 కోట్లతో యార్న్ బ్యాంకు ఏర్పాటు చేసుకున్నామని, నేతన్నలందరికీ ఉపాధి కల్పించాలని ఉద్దేశంతో చీరలు ఉత్పత్తికి ఆర్డర్ ఇచ్చామని, రాష్ట్ర ప్రభుత్వం లో వివిధ శాఖలకు అవసరమయ్యే అన్ని ఆర్డర్లు సిరిసిల్లకు అందించేలా ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా అభివృద్ధి ఆగదని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో నిధులు మంజూరు చేస్తుందని ప్రభుత్వ వెల్లడించారు.

కార్యక్రమంలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి రాజా మనోహర్ రావు, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారులు విజయలక్ష్మి, సిరిసిల్ల మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, దళిత సంఘం నాయకులు, వివిధ కుల సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రపంచం గర్వించే రాజ్యాంగం రచించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్
## రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14 :** ప్రపంచం గర్వించే ప్రజాస్వామ్యహిత రాజ్యాంగం రూపొందించిన మహోన్నత వ్యక్తి,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,డి.సి.పి.ఎ.భాస్కర్,జిల్లా అటవీ అధికారి శివ్ ఆశిష్ సింగ్, మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు లతో కలిసి ఆవిష్కరించారు.అనంతరం జిల్లా కేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను పరిశీలించారు.జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు సంబంధిత శిలాఫలకాలను రాష్ట్ర సమాచార సాంకేతిక,ఎలక్ట్రానిక్ %ఽ% కమ్యూనికేషన్స్,ఇండస్ట్రీస్ %ఽ% కామర్స్,లెజిస్లేటివ్ ఎఫైర్స్ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ... బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి,భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివని అన్నారు.దేశ ప్రజలు గర్వించేలా భారతరత్నగా అంబేద్కర్ ను గౌరవించుకోవడం జరిగిందని,అంబేద్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని తెలిపారు.ప్రజా సంక్షేమం,దేశ అభివృద్ధి కోసం ప్రభుత్వం అంబేద్కర్ ఆశయాలను అనుసరిస్తూ అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు.మున్సిపల్ సాధారణ నిధులు నుండి 72 లక్షల రూపాయల వ్యయంతో మంచిర్యాల పట్టణంలోని ఐ.బి. చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.జిల్లా ప్రజల సంక్షేమం కోసం 300 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను శరవేగంగా చేయడం జరుగుతుందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల ప్రజల రక్షణ కొరకు 256 కోట్ల రూపాయల వ్యయంతో కార్మెల్ పాఠశాల నుండి గోదావరి వరకు కరకట్ట నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని తెలిపారు.195 కోట్ల రూపాయల వ్యయంతో రోడ్లు భవనాల శాఖ పరిధిలో 4 పనులు, మున్సిపాలిటీ శాఖ నందు 30 కోట్ల రూపాయలు, ఎన్.పి.డి.సి.ఎల్.శాఖ పరిధిలో 32 కోట్ల రూపాయలతో 4 పనులు,పంచాయతీరాజ్ పరిధిలో దాదాపు17 కోట్ల రూపాయలతో 2 పనులు, టి.జి.ఈ.డబ్ల్యూ.ఐ.డి.సి. పరిధిలోని 31పాఠశాలలలో 12 కోట్ల 50 లక్షల రూపాయలతో పనులు,గిరిజన సంక్షేమ శాఖ పరిధిలో 13 కోట్ల రూపాయల పనులు,సింగరేణి పరిధిలో 12 కోట్ల రూపాయలతో 2 పనులు కలుపుకొని మొత్తం 22 శిలాఫలకాలు ఆవిష్కరించడం జరిగిందని,మంచిర్యాల అభివృద్ధికి అందరం సమిష్టిగా కృషి చేద్దామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు,ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మోదీకి కౌంటర్ ఇచ్చిన పీసీసీ చీఫ్ మహేష్ గౌడ్



నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:ప్రధాని మోదీ గతం మర్చిపోయి మాట్లాడుతున్నారు
HCU లో 5 బిల్డింగులను మోదీ వర్చువల్ గా ప్రారంభించారు.
మోదీ ప్రారంభించిన బిల్డింగులకు మున్సిపల్, ఫారెస్ట్, ఎన్విరాన్మెంట్ పర్మిషన్లు లేవు
మోదీ హయాంలో HCU భూముల్లోని చెట్లను నరకడం జరిగింది.
మోదీ మాటలు దయ్యాలు వేదాలు వల్లలించినట్టు ఉంది
కార్పోరేట్ కంపెనీల కోసం అటవీ భూములు లక్షల ఎకరాలు కట్టబెట్టారు
మోదీ ర్యాలీ కోసం వేల చెట్లు నరికేశారు
అహ్మదాబాద్ లోని గాంధీ నగర్లో 17 వేల చెట్లు నరికామని వారే ఒప్పుకున్నారు
గత 5 సంవత్సరాల్లో లక్ష తొమ్మిది వేల చెట్లను మోదీ ప్రభుత్వం నరికేసిందని పార్లమెంట్లో చెప్పారు
అదానీ, అంబానీ కోసం లక్షల ఎకరాల ఫారెస్ట్ భూములను మోదీ నాశనం చేసారు
HCU భూములపై మోదీ తెలుసుకొని మాట్లాడాలి..
మోదీ మొసలికన్నీరు కారుస్తున్నాడు.
తెలంగాణ లో సన్న బియ్యం, ఎస్సీ వర్గీకరణ, బిసి కులఘనన లాంటి విప్లవాత్మక కార్యక్రమాలు జరుగుతుంటే మోదీ వాటి గురించి మాట్లాడే ధైర్యం చేయడం లేదు..
ఏటా 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ఆ విషయం మాట్లాడ్డం లేదు..
తెలంగాణ లో జరుగుతున్న సంక్షేమ, అభివృద్ధి పై చర్చ జరగకుండా ఇలా మోదీ చేస్తున్నాడు
అభివృద్ధిలో దేశానికే తెలంగాణ ప్రామాణికం
తెలంగాణ అభివృద్ధి ,సంక్షేమం మోడీకి కనిపించకపోవడం విడ్డూరం
HCU భూముల గురించి మాట్లాడే అర్హత ప్రధాని మోడీకి లేదు
HCU భూముల విషయంలో మోదీ వాస్తవాలు తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది
ప్రధాన మంత్రి హోదాలో చౌకబారు విమర్శలు చేయడం మోడీకి సరికాదు
బిజేపి పాలిత రాష్ట్రాల్లో జరుగుతున్న చెట్ల నరికివేత, పర్యావరణ కాలుష్యము మోడీకి కనిపించడం లేదా?
తెలంగాణపై మోదీ మొసలి కన్నీరు కారుస్తున్నారు
తెలంగాణ అభివృద్ధి పట్ల చిత్తశుద్ధి ఉంటే కేంద్ర బడ్జెట్ లో నిధులు ఎందుకు కేటాయించలేదు

# ముందుకా... వెనక్కా...
## నిలిచిపోతున్న ఇంటర్నేషనల్ సర్వీసులు

విశాఖపట్టణం, ఏప్రిల్ 14,ఆంధ్రప్రదేశ్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖపట్నం నుంచి కొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులు నిలిపివేశారు. మరికొన్ని అంతర్జాతీయ విమాన సర్వీసులు ఇతర ప్రాంతాలకు తరలించారు. ఈ పరిణామం విశాఖపట్నం అభివృద్ధిపై ఇది తీవ్ర ప్రభావం పడనుందని విశాఖ వాసులు అభిప్రాయపడుతున్నారు.రాష్ట్రానికి, అందులోనూ ఉత్తరాంధ్రకు చెందిన వ్యక్తి కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్న సమయంలో ఇలాంటి పరిణామం చోటుచేసుకోవడం పట్ల ఆ ప్రాంత వాసులు విమర్శలు గుప్పిస్తున్నారు. సోషల్ మీడియా వేదికంగా విశాఖపట్నం అభివృద్ధిపై ప్రశ్నలు కురిపిస్తున్నారు. శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్ నాయుడు కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రిగా ఉన్నారు. ఆయన బాధ్యతలు చేపట్టిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన కనెక్టవిటీపై కీలక వ్యాఖ్యలు చేశారు. ఏపీకి దుబాయ్ విమానం తీసుకొస్తామని, వియత్నాం నుంచి సర్వీసు తీసుకొస్తామని అన్నారు. అలాగే దేశంలోని అన్ని ప్రాంతాలకు విశాఖపట్నం నుంచి విమాన సర్వీసులు అందుబాటులోకి తీసుకొస్తామని అన్నారు.కానీ ఇప్పుడు ఆయన ప్రకటనకు విరుద్ధంగా పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. వైజాగ్ నుంచి బ్యాంకాక్, కౌలాలంపూర్ (మలేషియా) సర్వీసులను నిలిపివేస్తున్నట్లు ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. వైజాగ్ నుంచి దుబాయ్ సర్వీస్ విజయవాడకు వెళ్లిపోయింది. వియత్నాం సర్వీస్ హైదరాబాద్‌కు వెళ్లిపోయింది. జాతీయ, అంతర్జాతీయ సర్వీసులతో కళకళలాడుతున్న వైజాగ్ ఎయిర్‌పోర్టు, ఇప్పుడు అంతర్జాతీయ సర్వీసులు నిలిపివేయడంతో వెలవెలబోతుందని అక్కడి వారు తెలిపారు.

మే 1 నుంచి నిలిచిపోనున్న సర్వీసులు

కరోనా తరువాత అంతర్జాతీయ సర్వీసులు వైజాగ్ నుంచి అవసరమని భావించిన అప్పటి ప్రభుత్వం సింగపూర్ సర్వీస్‌ను మొదల పెట్టింది. విశాఖ నుంచి ఎయిర్ ఏసియా సంస్థ 2023 ఏప్రిల్ 9న బ్యాంకాక్‌కు, 2024 ఏప్రిల్ 26న కౌలాలంపూర్ (మలేషియా)కు అంతర్జాతీయ సర్వీసులను ప్రారంభించింది. బ్యాంకాక్ సర్వీసులో ప్రతిరోజూ దాదాపు 200 మంది ప్రయాణీకులు రాకపోకలు సాగిస్తున్నాయి. కౌలాలంపూర్ సర్వీస్ ప్రతి రోజూ 150 నుంచి 200 మంది ప్రయాణికులు రాకపోకలు సాగిస్తున్నారు.అయితే ఈ రెండు సర్వీసులను మే 1 నుంచి నిలిపేస్తున్నట్లు ఎయిర్‌ఏసియా సంస్థ ప్రకటించింది. ఇక నుంచి వైజాగ్ నుంచి ఒకే ఒక్క సింగపూర్ సర్వీస్ నడవనుంది. విశాఖ నుంచి దుబాయ్‌కు విమాన సర్వీసు నిర్వహించేందుకు సిద్ధం కాగా రాష్ట్ర ప్రభుత్వం ఒత్తిడితో విజయవాడ నుంచి ప్రారంభించింది. వైజాగ్ నుంచి వియత్నాంలోని ప్రధాన నగరం హోచిమిన్ సిటీకి ఈ ఏడాది సర్వీసు ప్రారంభిస్తామని వియట్‌జెట్ ఎయిర్‌లైన్స్ ప్రకటించింది. అయితే ఈ సర్వీస్ హైదరాబాద్ నుంచి ప్రారంభించారు.

# ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్

విజయవాడ, ఏప్రిల్ 14, ఎంబీబీఎస్ పరీక్షల్లో మాల్‌ప్రాక్టీస్ చోటు చేసుకుంది. విజయవాడ సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వారంలోనే రెండోసారి మాల్‌ప్రాక్టీస్ బయటపడింది. దీంతో పరీక్షల నిర్వహణలో జరిగిన లోపంపై ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అలాగే డబ్బులు కూడా చేతులు మారాయని ఆరోపణలు వస్తున్నాయి.విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పార్ట్-1 కమ్యూనిటీ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ జరిగింది. ఈ ఘటనలో ఇద్దరు విద్యార్థులు పట్టుపడ్డారు. వారి హాల్ టిక్కెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. వారు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు విచారణకు హాజరుకానున్నారు.సరిగ్గా మూడు రోజుల క్రితమే సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలోనే ఎంబీబీఎస్ చివరి సంవత్సరం జనరల్ మెడిసిన్ పరీక్షలో మాల్ ప్రాక్టీస్ చోటు చేసుకుంది. పరీక్షలు రాస్తున్న సమయంలో ముగ్గురు విద్యార్థులు జేబుల్లో స్లిప్పులు ఉన్నాయి. వాటిని గుర్తించిన ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీ ఉన్నతాధికారులు హాల్ టికెట్లు, గుర్తింపు కార్డులు, సమాధానాల పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. వాటిని మాల్ ప్రాక్టీస్ కమిటీకి పంపారు. ఎన్ఆర్ఐ మెడికల్ కాలేజీకి చెందిన ఇద్దరు, నిమ్రా మెడికల్ కాలేజీకి చెందిన ఒకరు స్లిప్‌లతో మాల్ ప్రాక్టీస్ చేశారు. ఆ ముగ్గురు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్ కమిటీ ముందు హాజరయ్యారు. ఇంకా ఈ ఘటన మరవకముందే తాజాగా శనివారం మరో ఘటన చోటు చేసుకుంది. విద్యార్థుల్లో ఆందోళన నెలకొంది.రాష్ట్రవ్యాప్తంగా ఎన్టీఆర్ హెల్త్ యూనివర్శిటీకి అనుబంధంగా ఉన్న అన్ని గవర్నమెంట్ మెడికల్ కాలేజీల్లో పరీక్షలు జరుగుతున్నాయి. అయితే విజయవాడలోని సిద్ధార్థ గవర్నమెంట్ మెడికల్ కాలేజీలో వరుసగా మాల్‌ప్రాక్టీస్ ఘటనలు వెలుగు చూస్తున్నాయి. అయితే పరీక్షలకు ఎగ్జామినర్లు, పరిశీలకులు, ఇన్విజిలేటర్లుగా వైద్యులు కానివారిని నియమించారని ఆరోపణలు కూడా వెల్లువెత్తుతున్నాయి. శనివారం జరిగిన ఎంబీబీఎస్ మూడో సంవత్సరం పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడ్డారు.సెల్‌ఫోన్‌లు పరీక్ష కేంద్రంలోకి తీసుకెళ్లడంతోనే మాల్ ప్రాక్టీస్ జరుగుతుందని అనుమానం వ్యక్తం చేస్తున్నారు. అలాగే పరీక్షల నిర్వహణలో కూడా లోపాలు ఉన్నాయని కొందరు అంటున్నారు. దీనిపై స్పందించిన రిజిస్ట్రార్ రాధికారెడ్డి మాల్ ప్రాక్టీస్ అంశాన్ని తీవ్రంగా పరిగణిస్తామని, ఎగ్జామినర్లకు మెమోలు ఇస్తామని అన్నారు. ఇక నుంచి యూనివర్శిటీ నుంచి డేటా ఎంట్రీ ఆపరేటర్‌కు పంపి ప్రశ్నాపత్రాలు లీక్ కాకుండా చూస్తామని అన్నారు. బాధ్యుతలపై తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అలాగే ఇటీవలి పారా మెడికల్ కోర్సుల పరీక్షల్లోనూ మాల్ ప్రాక్టీస్ జరిగిందని ఆరోపణలు వెల్లువెత్తాయి

# నేడు ప్రపంచ కళా దినోత్సవం

ప్రపంచ కళా దినోత్సవాన్ని ప్రతి ఏట ఏప్రిల్ 15న ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తారు. సృజనాత్మకతపై ప్రపంచంవ్యాప్తంగా అవగాహన కలిపించడంకోసం ప్రపంచ కళల అసోసియేషన్ ఈ దినోత్సవాన్ని నిర్ణయించింది.

గ్వాడలజరాలో జరిగిన ప్రపంచ కళల అసోసియేషన్ యొక్క 17వ సమావేశంలో ఏప్రిల్ 15న ప్రపంచ కళా దినోత్సవంగా ప్రకటిస్తూ ప్రతిపాదన పంపడంతోపాటూ 2012లో మొదటిసారిగా ఉత్సవాలను నిర్వహించడం జరిగింది. టర్కీ దేశపు బెడ్రీ బయకమ్ ఈ ప్రతిపాదనకు సహాయం అందించగా, రోసా మరియా బురిల్లో వెలస్కో (మెక్సికో), అన్నే పుర్నీ (ఫ్రాన్స్), లియు డావీ (చైనా), క్రిస్టోస్ సైమోనైడ్స్ (సైప్రస్), అండర్స్ లిడెన్ (స్వీడన్), కాన్ ఐరీ (జపాన్), పావెల్ క్రాల్ (స్లొవేకియా), దేవ్ చౌరాముస్ (మారిషస్), హిల్డే రాంగ్స్కోగ్ (నార్వే) తదితరులు సంతకాలు చేశారు. దాంతో ఈ ప్రతిపాదన ఏకగ్రీవంగా అంగీకరించబడింది.

ఇటలీకు చెందిన చిత్రకారుడు లియొనార్డో డావిన్సి గౌరవార్థం ఆయన పుట్టినరోజైన ఏప్రిల్ 15న ఈ దినోత్సవం నిర్ణయించబడింది. కళా, ప్రపంచ శాంతి, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, సహనం, సోదర, బహుళ సాంస్కృతికత, ఇతర రంగాలకు డావిన్సి ప్రతీకగా నిలిచాడు.

# మంత్రుల పేషీలపై అవే కళ్లు
## వారిని వదిలించుకోవాలని వార్నింగ్

విజయవాడ, ఏప్రిల్ 14, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రుల పేషీలపై ఒక కన్నేసి ఉంచారు. నిరంతరం నిఘా పెట్టారు. మంత్రుల పేషీల్లోని ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై ఆరోపణలు వెల్లువెత్తుతుండటంతో వారిపై చర్యలకు దిగుతున్నారు. నేరుగా ఆయన రంగంలోకి దిగి వారిని తొలగించేందుకు సిద్ధమయ్యారు. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి అరోపణలు రావడంతో అతనిని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఇంటలిజెన్స్ నివేదికలను ఎప్పటికప్పుడు తెప్పించుకుంటూ మంత్రుల పేషీల్లో ఏమాత్రం అవినీతి జరుగుతున్నప్పటికీ వెంటనే చర్యలు తీసుకుంటున్నారు. అవినీతిని సహించేది లేదని, అవినీతికి పాల్పడితే ఎవరిని ఉపేక్షించేది లేదని చంద్రబాబు తరుచూ హెచ్చరిస్తూనే ఉన్నారు. అధికారిక వర్గాల్లో అవినీతి జాడ్యం అధికంగా ఉందని, వైసీపీ హయాంలో ఈ అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులు మారాలన్నారు. అయినా, కొంతమంది అధికారులు మారినట్లు కనిపించడం లేదు. ఈ క్రమంలోనే ఆ అధికారుల తీరుపై చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది.కొంతమంది మంత్రుల ఓఎస్డీ, పీఎస్ , పీఏలపై అవినీతి ఆరోపణలు వస్తున్నాయి. దీనిపై నిఘా వర్గాల నుంచి ఎప్పటికప్పుడు చంద్రబాబు నివేదిక తెప్పించుకున్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే మంగళవారం ఏపీ కేబినేట్ సమావేశం జరగనున్న నేపథ్యంలో మంత్రుల పేషిలో కొనసాగుతున్న అవినీతి వ్యవహారంపై చర్చించనున్నట్లు తెలుస్తోంది. ముఖ్యమంత్రి హెచ్చరించినా కొంతమంది మంత్రుల సిబ్బంది ప్రవర్తనలో మార్పు లేకపోవడంతో చంద్రబాబు ఆగ్రహంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే మంత్రి కొల్లు రవీంద్ర ఓఎస్డీపై అవినీతి ఆరోపణలు రావడంతో అతని తొలగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. గతంలోనూ హోంమంత్రి అనిత పీఏపై ఫిర్యాదులు రాగానే విధుల నుంచి తొలగించాలని ఆదేశించారు. మరికొంతమంది మంత్రుల సిబ్బందిపై ఆరోపణలు వస్తుండటంతో కేబినేట్ భేటీ సందర్భంగా సిబ్బందిపై నిఘా ఉంచడం, అవినీతిని అరికట్టే చర్యలపై నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉంది.కొందరు మంత్రులు హెచ్చరించినా వినకపోవడంతో వారిపై నేరుగా చర్యలకు దిగుతున్నారు.గతంలోనూ హోంమంత్రి వంగలపూడి అనిత పీఏపై ఫిర్యాదులు రావడంతో వెంటనే విధుల నుంచి తొలగించాలని చంద్రబాబు ఆదేశించారు. ఇంకా అనేక మంది మంత్రుల పేషీల్లో ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లు చేతివాటం ప్రదర్శిస్తున్నారన్న నిఘా సంస్థల నివేదికలతో చంద్రబాబు నాయుడు మంత్రులను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నారు. గుడ్డిగా వారిని నమ్మవద్దని, వారిపై ఒక కన్నేసి ఉంచాలని చెబుతున్నప్పటికీ వారిపై ఎక్కువగా ఆధారపడుతున్న మంత్రుల పేషీల్లోనే ఈ రకమైన తతంగం జరుగుతుందని గుర్తించారు. దీంతో మంత్రులకు తెలియకుండానే వారి పేషీల్లోని సిబ్బందిని తొలగిస్తున్నట్లు జీఏడీ నుంచి ఆదేశాలు అందతుండం విశేషం.ఈ విషయంపై మంగళవారం జరిగే మంత్రి వర్గ సమావేశంలో చంద్రబాబు మరోసారి మంత్రులకు క్లాస్ పీకే అవకాశాలు కనిపిస్తున్నాయి. మంత్రులు కేవలం తమ శాఖపైన దృష్టి పెట్టడమే కాకుండా తన పేషీలో ఏ: జరుగుతుందన్నది ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ జాగ్రత్తగా లేకపోతే వారు ప్రభుత్వానికి చెడ్డపేరు తెస్తారని చంద్రబాబు కేబినెట్ మీటింగ్ లో గట్టిగా చెప్పనున్నారు. ఇప్పటికే కొందరు మంత్రుల ఓఎస్డీలు, పీఏలు, పీఎస్ లపై వచ్చిన ఆరోపణలకు సంబంధించిన నివేదికలను కూడా మంత్రుల ముందు ఉంచనున్నారు. ఇలా ఉపేక్షించుకుంటూ వెళితే మంత్రులు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్న హెచ్చరికలు చంద్రబాబు జారీ చేయనున్నారు. దీంతో ఏ మంత్రులకు క్లాస్ పీకుతారన్నది ఉత్కంఠగా మారింది.

## జనసేన ఖాతాలోకి నిడదవోలు మున్సిపాలిటీ

రాజమండ్రి, ఏప్రిల్ 14ఏపీలో జనసేన ఖాతాలో తొలి మున్సిపాలిటీ చేరింది. తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. నిడదవోలు మున్సిపాలిటీలో అవిశ్వాస తీర్మానం వీగింది. 13 మంది వైసీపీ కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారు. టీడీపీతో కలిపి ఆ పార్టీ బలం 15కు చేరింది. దీంతో నిడదవోలు మున్సిపాలిటీని జనసేన కైవసం చేసుకుంది. జనసేన పార్టీకి ఒక్క కౌన్సిలర్ లేకపోయినా మున్సిపాలిటీని దక్కించుకోవడం విశేషం.జీరో సభ్యుల నుంచి మున్సిపాలిటీ జనసేన పరం అయ్యేలా స్థానిక ఎమ్మెల్యే మంత్రి కందుల దుర్గేష్ చక్రం తిప్పారు. మంత్రి కందుల దుర్గేష్ రాజకీయ చతురతతో నిడదవోలు మున్సిపాలిటీ పీఠం జనసేన కైవసమైందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. కాగా, కూటమి ప్రభుత్వం పాలన నచ్చి వైసీపీ కౌన్సిలర్లు జనసేనకు మద్దతు తెలిపారని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ చెప్పారు.మున్సిపాలిటీలో మొత్తం 25 మంది కౌన్సిలర్లు ఉన్నారు. జనసేనకు ఇక్కడ ఒక్క కౌన్సిలర్ కూడా లేరు. గత ఎన్నికల్లో 28 స్థానాలకు గాను 27 స్థానాల్లో వైఎస్ఆర్ సీసీ కౌన్సిలర్లు విజయం సాధించారు. ఒక్క స్థానంలో టీడీపీ కౌన్సిలర్ గెలుపొందారు. కందుల దుర్గేశ్ ఇక్కడ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం, మంత్రి కావడం జరిగింది.మారిన రాజకీయ పరిణామాల నేపథ్యంలో మొత్తం 13 మంది వైసీపీ కౌన్సిలర్లు పార్టీకి రాజీనామా చేసి జనసేనలో చేరారు. మిగతా కౌన్సిలర్లు ఏప్రిల్ 3న అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు. దీనికి సంబంధించి కౌన్సిలర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఎక్స్ అఫీషియోగా మంత్రి కందుల దుర్గేశ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఓటుతో అవిశ్వాస తీర్మానం వీగిపోయింది. దీంతో నిడదవోలు మున్సిపాలిటీ జనసేన కైవసమైంది.రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా జనసేన ఖాతాలోకి నిడదవోలు మున్సిపాలిటీ చేరింది. మంత్రి కందుల దుర్గేశ్ రాజకీయ చతురతతో జనసేన ఈ విజయం సాధించిందని ఆ పార్టీ నేతలు చెబుతున్నారు. 9 నెలల నుంచి నిడదవోలు మున్సిపాలిటీలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, కూటమి ప్రభుత్వం సంక్షేమ పాలన నచ్చి 13 మంది వైసీపీ కౌన్సిలర్లు జనసేనలో చేరినట్లు స్పష్టం చేశారు.

# అంబేద్కర్ అందరి వారు
## సీ కె మూర్తి కాంటెస్టేడ్ కార్పొరేటర్



గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:సోమవారంనాడు గోషామహల్ నియోజకవర్గం లోని జాంబాగ్ డివిజన్ న్యూ ఉస్మాన్ గంజ్ ప్రాంతంలో రాజ్యాంగ నిర్మాత స్వర్గీయ. శ్రీ. బి అర్ అంబెడ్కర్ గారి జయంతి కార్యక్రమం సీ కె మూర్తి కాంటెస్టే కార్పొరేటర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపి దాదాపు 1000 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మమా సంతోష్‌గుప్తా మాట్లాడుతూ జాతీయకాంగ్రెస్ పార్టీ జై బాపు జై భీమ్ జై సంవిధన్ కార్యక్రమం నిర్వహించడంతో పార్లమెంట్ సాక్షిగా శ్రీ. బి అర్ అంబెడ్కర్ గారి కోసం అమిత్‌షా మాట్లాడిన వాఖ్యాలను సరిదిద్దు కోవడానికి బిజేపీ వాళ్ళు శ్రీ. బి అర్ అంబెడ్కర్ విగ్రహాల బాట పట్టారు. సీ కె మూర్తి కాంటెస్టే కార్పొరేటర్ మాట్లాడుతూ అంబేద్కర్ అందరి



వారుఅంబేద్కర్ వాదులు ఏప్పటికి కాంగ్రెస్ పార్టీతోనే ఉంటారు అని అన్నారు.

ఈ కార్యక్రమం లోటీపీసీసీ ప్రధాన కార్యదర్శి కైలాష్ ,జై బాపు జై భీమ్ జై సంవిధన్ నియోజకవర్గం కో ఆర్డినేటర్, మమతా సంతోష్ గుప్తా మాజీ కార్పొరేటర్.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సంతోష్ గుప్త. బద్దం సతీష్ గౌడ్, దాసరి రాజకుమార్,బ్లాక్ ప్రెసిడెంట్ శ్యాం సింగ్. సుభాష్. బద్రీనాథ్. కిషన్. నర్సింగ్ నేత, అజయ్ సక్సెనా. కైలాష్ సింగ్. ఇస్మాయిల్. రమేష్ గౌడ్.రవీందర్ రెడ్డి. బుచ్చి కాకా.యోగేందర్,క్రిష్ణతదితరులు పాల్గోన్నారు.

# 6 లైన్ రోడ్డుగా నేషనల్ హైవే 65

విజయవాడ, ఏప్రిల్ 14,హార్బర్లను నేషనల్ హైవేలకు అనుసంధానం చేయాలనే ప్రతిపాదనలు ఇటీవల తెరపైకి వచ్చాయి. దీంట్లో భాగంగా.. విజయవాడ–మచిలీపట్నం జాతీయ రహదానిరి విస్తరించనున్నారు. దీంతో ఈ మార్గంలో ఉన్న ప్రాంతాలు మరింత అభివృద్ధి చెందే అవకాశం ఉంది.

విజయవాడ– మచిలీపట్నం నేషనల్ హైవే 65ని ఆరు వరుసలుగా విస్తరించేందుకు.. ఎన్‌హెచ్ఏఐ కార్యాచరణ ప్రారంభించింది. జాతీయ రహదారులను నౌకాశ్రయాలకు అనుసంధానం చేసే ప్రాజెక్టులో భాగంగా.. ఈ రహదారిని మచిలీపట్నం పోర్టు వరకూ విస్తరిస్తారు. ఇందుకోసం సమగ్ర ప్రాజెక్టు నివేదికను సిద్ధం చేస్తున్నారు. విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు జాతీయ రహదారి 63 కిలో మీటర్ల మేర ఉంది. దీంట్లో అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు కంకిపాడు– ఉయ్యూరు మధ్య చలివేంద్రపాలెం సమీపంలో క్రాస్ అవుతుంది. 2.చలివేంద్రపాలెం నుంచి మచిలీపట్నం వరకు 44 కిలోమీటర్ల మేర ప్రస్తుతమున్న 4 వరుసల రోడ్డును ఆరు వరుసలుగా విస్తరిస్తారు. మచిలీపట్నం సమీపంలో ఒంగోలు– కత్తిపూడి జాతీయ రహదారి రెండు వరుసలుతో ఉంది. దీన్ని మాచవరం రైస్‌మిల్లు వరకు 4 కిలోమీటర్లు నాలుగు వరుసలుగా విస్తరిస్తారు.మాచవరం రైస్ మిల్లు వద్ద నుంచి పోర్టుకు 3.7 కిలోమీటర్లను నాలుగు వరుసలతో కొత్తగా రహదారిని నిర్మిస్తారు. వీటిలో ఆరు వరుసలుగా విస్తరించనున్న 44 కి.మీలతోపాటు 3.7 కి.మీ. మేర నాలుగు వరుసల హైవే నిర్మాణాన్ని ఎన్‌హెచ్ఏఐ చేపడుతుంది.ఒంగోలు– కత్తిపూడి హైవేలో 4 కిలోమీటర్ల మేర విస్తరించే పనులను కేంద్ర రవాణా, జాతీయ రహదారుల మంత్రిత్వశాఖ (మోర్త్) పర్యవేక్షిస్తుంది. ఈ రహదారికి చెందిన డీపీఆర్ తయారీ బాధ్యత చైతన్య, ఎంఎస్ పార్క్ జేవీ సంస్థకు అప్పగించారు.విజయవాడ నుంచి మచిలీపట్నం వరకు ఉన్న హైవేలో.. ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచి మాత్రమే రహదారిని విస్తరించనున్నారు..విజయవాడలోని బెంజ్ సర్కిల్ నుంచి పోరంకి, పెనమలూరు కూడలి, కంకిపాడు మీదుగా చలివేంద్రపాలెం వరకు 19 కిలోమీటర్ల మేర ఉన్న మార్గాన్ని ఆరు వరుసలుగా విస్తరించడంపై ఇంకా స్పష్టత లేదు.విజయవాడ నగర పరిధిలో వాహన రద్దీ ఈ పరిధిలోనే ఎక్కువగా ఉంటుంది. హైవే నుంచి పోర్టు కనెక్టివిటీకి ఎన్‌హెచ్ఏఐ ప్రాధాన్యం ఇస్తోంది. ఇందులో భాగంగా ఓఆర్ఆర్ క్రాస్ అయ్యే ప్రాంతం నుంచే పోర్టుకు అనుసంధానంపై ప్రస్తుతం దృష్టిపెట్టినట్టు అధికారులు చెబుతున్నారు.హైవే విస్తరణతో రోడ్డు వెడల్పు అవుతుంది. దీనివల్ల ట్రాఫిక్ సాఫీగా సాగుతుంది. వాహనాల రాకపోకలు సులువుగా ఉండటం వల్ల ప్రయాణ సమయం తగ్గుతుంది.విజయవాడ – మచిలీపట్నం మధ్య వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయి. సరుకు రవాణా సులువుగా, త్వరగా జరుగుతుంది ఇది వ్యాపారాలకు లాభదాయకం.మచిలీపట్నం సమీపంలోని మంగినపూడి బీచ్ వంటి పర్యాటక ప్రాంతాలకు వెళ్లడం సులభమవుతుంది. మంచి రోడ్డు సౌకర్యం పర్యాటకులను ఆకర్షిస్తుంది.

# జూన్ 12 న టిడ్కో ఇళ్లలో గృహప్రవేశాలు

కాకినాడ, ఏప్రిల్ 14, ఆంధ్రప్రదేశ్ పట్టణాభివృద్ధి సంస్థ (ఏపీ టిడ్కో) పేదల సొంతింటి కలను నిజం చేసేందుకు నిర్మిస్తున్న గృహ సముదాయాలు త్వరలోనే లబ్ధిదారులకు అందుబాటులోకి రానున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 12వ తేదీ నాటికి ఈ ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసి లబ్ధిదారులకు అప్పగించాలని గట్టిగా ఆదేశించడంతో పనులు వేగవంతమయ్యాయి. వాస్తవానికి.. ఈ గృహ నిర్మాణ ప్రాజెక్టు 2018లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం పట్టణ ప్రాంతాల్లోని పేద ప్రజల కోసం 2,592 ఇళ్లను మంజూరు చేయడంతో ప్రారంభమైంది. నర్సీపట్నం మున్సిపాలిటీ పరిధిలోని బలిఘట్టం , బయ్యపురెడ్డిపాలెం ప్రాంతాల్లో ఈ నిర్మాణాలు చేపట్టారు.తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 1,824 ఇళ్ల నిర్మాణం ప్రారంభం కాగా, దాదాపు 80 శాతం పనులు అప్పుడే పూర్తయ్యాయి. అయితే వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ ప్రాజెక్టుకు తగిన ప్రాధాన్యం లభించలేదు. మౌలిక సదుపాయాలు కల్పించి.. మిగిలిన పనులను పూర్తి చేసి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాల్సినప్పటికీ.. పనులు మాత్రం అసంపూర్తిగానే ఉండిపోయాయి. ఆ సమయంలో.. అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తుండటంతో హడావుడిగా 1,156 మంది లబ్ధిదారులకు కేవలం తాళాలు మాత్రమే అందజేశారు. కనీస మౌలిక వసతులు కూడా లేని ఇళ్లకు తాళాలు ఇస్తే ఎలా నివసించగలమని లబ్ధిదారులు తీవ్రంగా ప్రశ్నించారు. కొద్ది రోజుల్లోనే అన్ని పనులు పూర్తి చేస్తామని అప్పటి పాలకులు హామీ ఇచ్చినా అది కార్యరూపం దాల్చలేదు.రాష్ట్రంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించింది. లబ్ధిదారుల ఆవేదనను గుర్తించిన ప్రభుత్వం, వెంటనే చర్యలు చేపట్టింది. మూడు రోజుల క్రితం రాష్ట్ర స్థాయి అధికారులు మున్సిపల్ కమిషనర్లతో ఆన్‌లైన్‌లో సమావేశం నిర్వహించి.. పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయడానికి స్పష్టమైన మార్గదర్శకాలు జారీ చేశారు. దీంతో మున్సిపల్ అధికారులు ఇప్పుడు యుద్ధ ప్రాతిపదికన ఇళ్ల నిర్మాణ పనులపై దృష్టి సారించారు.గృహ సముదాయాలను క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పుడు అనేక సమస్యలు వెలుగులోకి వచ్చాయి. ముఖ్యంగా.. తాగునీటి సరఫరా వ్యవస్థ పూర్తిగా ఏర్పాటు చేయలేదు. సర్వీసు రిజర్వాయర్ల నిర్మాణం పూర్తి చేసి.. పైపులైన్లు వేసి నీటిని అందించాల్సి ఉంది. సీసీ రోడ్ల నిర్మాణం కేవలం పది శాతం మాత్రమే పూర్తయింది. డ్రైనేజీ వ్యవస్థ పనులు సగం వరకే జరిగాయి. సెప్టిక్ ట్యాంకుల నిర్మాణం 60 శాతం, విద్యుత్ పనులు కేవలం 25 శాతం మాత్రమే పూర్తయ్యాయి. ప్రస్తుతం ఈ పనులన్నింటినీ నూరు శాతం పూర్తి చేయడానికి అధికారులు ఒక సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందిస్తున్నారుగతంలో బ్యాంకుల నుండి రుణాలు పొందిన లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణం పూర్తి కాకపోవడంతో రుణ వాయిదాలు సకాలంలో చెల్లించలేక తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అద్దె ఇళ్లలో నివసిస్తూ, మరోవైపు సిద్ధంకాని ఇళ్లకు బ్యాంకు వాయిదాలు చెల్లించడం వారికి భారంగా మారింది. ఈ సమస్యను నర్సీపట్నం శాసన సభ్యులు, శాసన సభాపతి చింతకాయల అయ్యన్నపాత్రుడు స్వయంగా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. బ్యాంకులకు చెల్లించాల్సిన అపరాధ రుసుమును ప్రభుత్వమే భరించి లబ్ధిదారులకు ఆర్థికంగా ఊరట కలిగించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. దీనిపై ముఖ్యమంత్రి నుండి సానుకూల స్పందన వస్తుందని లబ్ధిదారులు ఆశగా ఎదురు చూస్తున్నారు.మరోవైపు.. ఇళ్లు మంజూరైనప్పటికీ వివిధ కారణాల వల్ల 341 మంది లబ్ధిదారులకు బ్యాంకుల నుండి రుణాలు మంజూరు కాలేదు. వారిలో కొందరు రుణ అర్హత కోల్పోవడం, వయో పరిమితి దాటడం లేదా ఇతర ప్రాంతాలకు వలస వెళ్లడం వంటి కారణాలను అధికారులు గుర్తించారు. వీరందరికీ అధికారులు నోటీసులు జారీ చేసి.. 15 రోజుల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు.సొంతంగా డబ్బులు వెచ్చించి ఇళ్లు పూర్తి చేసుకుంటారా.. కుటుంబంలో సంపాదన కలిగిన మరొకరిని చేర్చుకుంటారా లేదా ఇల్లు వద్దనుకుంటున్నారా అని అధికారులు ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. వారి సమాధానాల ఆధారంగా తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఒకవేళ ఏమైనా ఇళ్లు మిగిలిపోతే.. అర్హులైన కొత్త లబ్ధిదారులను గుర్తించి వారికి కేటాయించే అవకాశం కూడా ఉంది. ఈ చర్యల ద్వారా ప్రభుత్వం పేదల సొంతింటి కలను త్వరలోనే నిజం చేస్తుందని లబ్ధిదారులు విశ్వసిస్తున్నారు.

# రాణా దొరికాడు..మరి హెడ్లీ ఎక్కడ

ముంబై, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) 2008 ముంబై ఉగ్రవాద దాడులలో కీలక కుట్రదారుడు తహవ్వుర్ రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించిన నేపథ్యంలో.. మరొక ప్రధాన కుట్రదారుడు డేవిడ్ హెడ్లీని ఎప్పుడు తీసుకువస్తారనే చర్చ ఇప్పుడు దేశవ్యాప్తంగా జరుగుతోంది. అయితే అతడిని భారతదేశానికి తీసుకురావడం దాదాపు అసాధ్యంగా కనిపిస్తోంది.ముంబై దాడులకు ముందు.. ఆ కుట్రలో కీలక పాత్ర పోషించిన డేవిడ్ కోల్మన్ హెడ్లీ ముంబైలో రిక్కీ నిర్వహించాడు. అతడికి అన్ని విధాలా రాణా సహాయం చేశాడు. ఇప్పుడు రాణాను అమెరికా ప్రభుత్వం భారతదేశానికి అప్పగించేంది. కానీ హెడ్లీని అప్పగించడానికి అమెరికా సిద్ధంగా లేదని తెలుస్తోంది. దీనికి చట్టపరమైన, దౌత్య, వ్యూహాత్మక కారణాలు ఉన్నాయని గూఢచారి వర్గాలు వెల్లడించాయి. 2010లోనే హెడ్లీ తనను భారత్, పాకిస్తాన్, డెన్మార్క్ దేశాలకు అప్పగించకూడదని అమెరికా అధికారులతో ఒప్పందం చేసుకున్నట్లు తెలియజేశారు. ఇది చట్టబద్ధమైన ఒప్పందమని.. రాణా వంటి కుట్రదారులకు వ్యతిరేకంగా సాక్ష్యం ఇచ్చినందుకు బదులుగా అతనికి మరణశిక్ష నుంచి తప్పించుకున్నాడని ఆ వర్గాలు వివరించాయి. ముంబై దాడులలో తన పాత్ర, లష్కర్–ఎ–తోయిబా, పాకిస్తాన్ ఐఎస్ఐతో సంబంధాల గురించి అతను అంగీకరించిన నేపథ్యంలో.. అమెరికా గూఢచారి సంస్థలకు అతను కీలకంగా మారాడుహెడ్లీని భారతదేశానికి అప్పగించడం వల్ల తమ దేశ గూఢచార కార్యకలాపాలు, ప్రస్తుత విచారణలకు అడ్డంకులు ఏర్పడతాయని అమెరికా భావిస్తోందని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఎఫ్‌బిఐ వంటి అమెరికన్ గూఢచారి సంస్థలతో అతనికి సంబంధాలు ఉన్నాయి. అతను గతంలో వాటికి రహస్య సమాచారం చేరవేస్తూ సీక్రెట్ ఇన్‌ఫార్మర్ గా పనిచేశాడని ఆ వర్గాలు వెల్లడించాయి. అలాగే ముంబై దాడి సమాచారం ముందుగానే అమెరికా గూఢచారి సంస్థల దృష్టికి వచ్చిందని, కానీ దానిని నివారించడానికి అమెరికా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోలేదని కొన్ని లీక్ అయిన డాక్యుమెంట్ల ద్వారా తెలుస్తోంది. ఈ నేపథ్యంలో హెడ్లీని అప్పగించడం వల్ల అమెరికా సమాచార సేకరణ పద్ధతులు, ఉగ్రవాది–ఇన్‌ఫార్మర్‌గా హెడ్లీ వ్యవహారం బహిర్గతం కావచ్చని పేర్కొన్నారు. ముందస్తు ఒప్పందం ప్రకారం అతనికి మరణశిక్ష విధించకూడదు. కానీ అజ్మల్ కసబ్ వంటి ఉగ్రవాదుల విషయంలో కఠిన వైఖరి అనుసరించిన భారత్ ఈ షరతును అంగీకరించలేదని గూఢచారి వర్గాలు తెలిపాయి. ఇవన్నీ హెడ్లీ అప్పగింతకు అడ్డంకులుగా మారాయి.ట్రావెల్ ఏజెన్సీ నడుపుతున్న సమయంలో అతనికి హెడ్లీ పరిచయమయ్యాడు. ముంబై ఉగ్రదాడికి ముందు పాకిస్తానీ–అమెరికన్ ఉగ్రవాది డేవిడ్ హెడ్లీతో రాణా సంబంధం కలిగి ఉండేవాడని భారత విచారణ ఏజెన్సీ అయిన ఎన్ఐఏ తెలిపింది. 26/11 దాడికి ముందు 8 సార్లు హెడ్లీ భారతదేశానికి వచ్చాడని.. ఆ సమయంలో 231 సార్లు రాణాతో సంప్రదింపులు జరిపాడని తెలిపింది. దాడులకు ముందు 2006, సెప్టెంబర్ 14న హెడ్లీ మొదటిసారి భారతదేశానికి వచ్చి రిక్కీ నిర్వహించాడని.. అప్పుడు 32 సార్లు రాణాతో మాట్లాడినట్లు పేర్కొంది. హెడ్లీ భారతదేశానికి వచ్చినప్పుడల్లా.. ఒకసారి 23 సార్లు, మరోసారి 40 సార్లు, మరొకసారి 66 సార్లు.. ఇలా అనేకసార్లు మాట్లాడినట్లు తెలిపింది. దాడులకు సంబంధించిన ప్రాంతాల ఎంపికలో హెడ్లీకి రాణా ఎలా సహాయం చేశాడో ఎన్ఐఏ డాక్యుమెంట్లు స్పష్టంగా వివరించాయి.26/11 ముంబై దాడుల ప్రధాన కుట్రదారుడు తహవుర్ రాణాను భారత జైలులో వీఐపీ ట్రీట్మెంట్ ఇస్తూ.. బిర్యానీలు పెట్టి పోషించకూడదని, అతడిని ఉరితీయాలని దేశ ప్రజలు సోషల్ మీడియా వేదికల ద్వారా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.వారిలో 2008లో ముంబై ఉగ్రవాద దాడుల నుండి అనేక మంది ప్రాణాలను కాపాడిన స్థానిక టీ విక్రేత 'ఛోటు చాయ్ వాలా' అలియాస్ మహ్మద్ తౌఫిక్ కూడా ఉన్నారు. ఉగ్రవాదులను అంతం చేయాలంటే దేశంలో కఠినమైన చట్టాలు తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అజ్మల్ కసబ్‌కు ఇచ్చినట్లుగా తహవ్వుర్ రాణాకు ప్రత్యేక సెల్ లేదా, బిర్యానీ, ఇతర సౌకర్యాలు అందించాల్సిన అవసరం లేదన్నారు.

# దేశవ్యాప్తంగా హై అలెర్ట్...

న్యూఢిల్లీ, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) దేశంలో ప్రస్తుతం ఉద్రిక్త వాతావరణం నెలకొంది. ఇప్పటికే వక్ఫ్ చట్టానికి నిరసనగా పలు రాష్ట్రాల్లో ముస్లింలు హింసాత్మక నిరసనలు చేస్తుండగా.. మరోవైపు దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఉగ్రదాడులు జరిగే అవకాశం ఉందని నిఘా సంస్థలు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ నేపథ్యంలో కేంద్ర హోం శాఖ అన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అప్రమత్తం చేసింది. ముఖ్యంగా తీరప్రాంతాల నగరాలు అప్రమత్తంగా ఉండాలని, అక్కడ గస్తీ చర్యలు ముమ్మరం చేయాలని సూచించింది.2008లో ముంబైలో జరిగిన 26/11 ఉగ్రదాడిలో ఉగ్రవాదులు సముద్ర మార్గం ద్వారా ప్రవేశించి దాడులకు పాల్పడిన విషయం తెలిసిందే. ఆ దాడిలో ప్రధాన సూత్రధారి, కరుడుగట్టిన ఉగ్రవాది అయిన లష్కరే ఉగ్రవాది తహవూర్ రాణాని ఇటీవలే అమెరికా నుంచి భారత ప్రభుత్వం ఇండియాకు తీసుకువచ్చింది. అతడిని ఎన్ఐఏ అధికారులు ప్రస్తుతం విచారణ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు దేశంలో మరోసారి దాడులకు తెగబడవచ్చని నిఘా సంస్థలు కేంద్ర హోంశాఖకు నివేదిక సమర్పించాయి. దాంతో హోంశాఖ అన్ని రాష్ట్రాలకు హెచ్చరికలు జారీ చేసింది.అయితే ఆ ఉగ్రవాదులలో కొంతమంది సరిహద్దుల దాటి భారతభూభాగంలో ప్రవేశించగా.. మరికొందరు సముద్ర మార్గాన దేశంలోకి చొరబడే అవకాశముందని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.ఈ ఉగ్రదాడులు డ్రోన్లు, ఐఈడీ బాంబుల లాంటి భారీ పేలుడు చేసే పదార్థాల వాడకంతో జరగవచ్చని, సముద్ర తీర ప్రాంతాల్లో మరింత నిఘా అవసరమని సూచనలు ఇచ్చింది. అంతేకాకుండా, రైల్వే వ్యవస్థపై కూడా ఉగ్రదాడుల ప్రమాదం ఉన్న నేపథ్యంలో.. నిఘా సంస్థలు ప్రత్యేకంగా రైల్వే శాఖను కూడా హెచ్చరించాయి.వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో జరుగుతున్న నిరసనలు హింసాత్మకంగా మారాయి.రెండు రోజులుగా పెద్ద ఎత్తున జరిగిన ఆందోళనల నేపథ్యంలో ముగ్గురు ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. శుక్రవారం జరిగిన హింసాత్మక ఘటనల్లో ఇద్దరు మరణించగా, శనివారం జరిగిన కాల్పుల్లో మరొకరు మృతిచెందినట్టు సమాచారం. మరణించిన ఇద్దరిలో తండ్రి కొడుకులు ఉన్నారని సమాచారం. ఈ విషయాన్ని లా అండ్ ఆర్డర్ శాఖకు చెందిన అడిషనల్ డైరెక్టర్ జనరల్ జావేద్ షమీమ్ వెల్లడించారు. ముస్లింలు అధికంగా నివసించే ముర్షిదాబాద్ జిల్లాలో ఇప్పటివరకు 118 మందిని అరెస్ట్ చేసినట్టు ఆయన పేర్కొన్నారు.వక్ఫ్ చట్ట వ్యతిరేకంగా జరుగుతున్న నిరసనలు హింసాత్మక రూపం తీసుకున్న నేపథ్యంలో.. కోల్‌కతా హైకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. నిరసనాకారులను కట్టడి చేయడానికి చర్యలు తీసుకోవాలని, కేంద్ర బలగాలను మోహరించాలని ఆదేశాలు జారీ చేసింది. ముఖ్యంగా హింసాత్మక ఘటనలు నమోదైన జంగీపూర్ ప్రాంతంలో కేంద్ర బలగాలను తక్షణం దింపాలని స్పష్టంగా పేర్కొంది.ఈ పరిణామాల నేపథ్యంలో పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ స్పందించారు. వక్ఫ్ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయబోమని స్పష్టంగా తెలియజేశారు. "ప్రజలకు నా విజ్ఞప్తి ? రాష్ట్రంలోని అన్ని మతాలవారూ శాంతి పాటించండి. ఎవరూ ఉద్రిక్త పరిస్థితులను సృష్టించకండి. రాష్ట్రంలో ఏవైనా హింసాత్మక ఘటనలు చోటుచేసుకుంటే, ఆ ప్రభావం చివరకు ప్రజలపైనే ఉంటుంది. హింస ఏ వర్గానికి, మతానికి, కులానికీ మేలు చేయదు. ప్రతీ మనిషి జీవితం అమూల్యం, దాన్ని గౌరవించాలి" అని ఆమె వ్యాఖ్యానించారు

# రాజకీయాల్లోకి ఏబీవీ...

రాజమండ్రి, ఏప్రిల్ 14, ఏపీ మాజీ ఐపీఎస్ అధికారి ఏబీ వెంకటేశ్వరరావు సంచలన ప్రకటన చేశారు. తాను రాజకీయాల్లోకి ఎంట్రీ ఇవ్వాలని నిర్ణయించుకున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు. రాజకీయాల్లోకి రావాలని అనిపించిందని, అందుకే రాజకీయాల్లోకి వస్తున్నట్లు వెల్లడించారు. మెరుగైన సమాజం కోసం పాటు పడేందుకే వస్తున్నట్లు తెలిపారు. అంతేకానీ పదవులు ఆశించి మాత్రం కాదన్నారు.మాజీ సీఎం జగన్‌తో తనకు ఎలాంటి విభేదాలు, వ్యక్తిగత కక్షలు అస్సలు లేవన్నది ఆయన మాట. జగన్ అక్రమాలను కచ్చితంగా బయటకు తెస్తానని కుండబద్దలు కొట్టేశారు. కోనసీమ జిల్లా ముమ్మిడివరం మండలం కోడికత్తి శ్రీను కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా మీడియాతో మాజీ ఐపీఎస్ అధికారి మాట్లాడారు. ఊహించలేని విధంగా విధ్వంసం జరిగిందన్నారు. గడిచిన ఐదేళ్లు ఊహించని డ్యామేజ్ జరిగిందన్నారు.జగన్ పార్టీ, పునాదులు నేరాలు, హత్యలు, అవినీతి, అరాచకం,అణిచివేత పునాదులపై నిర్మించారన్నారు. రాజకీయాలంటే కేవలం సంపాదన, అడ్డు వచ్చినవారిని అణిచివేయడమేన్నారు. ప్రజల గురించి ఆయనకు ఏమాత్రం పట్టలేదన్నారు. వయస్సు వచ్చిన దగ్గర నుంచి రాజకీయాల్లోకి వచ్చిన వరకు ఆయన చేసిన పనులన్నీ ఇవేనన్నారు.ఆయనలాంటి మనసత్వం ఉన్నవారిని, సభ్యత సంస్కారం లేని వారిని పెంచి పోషిస్తారని, అలాంటి వారికే ప్రమోషన్లు సైతం ఇస్తున్నారని అన్నారు. ప్రతిపక్ష నేతలు ఇళ్లు, ఆఫీసులపై దాడి చేసిన వారికి మాత్రమే ప్రమోషన్ ఆయన ఇస్తారని గుర్తు చేశారు. ప్రజాలను కుల, మత వర్గాలుగా విభజించి తన దోపిడీని సాగించాలనే ఆలోచనున్న వ్యక్తిని అన్నారు. ఆయన్ని అనుసరిస్తే సమాజం ఎటువైపు వెళ్తుందో ఊహించలేమన్నారు.జగన్ అధికారంలోకి రాకముందు బలైన వ్యక్తి కోడి కత్తి శ్రీను అని చెప్పారు ఏబీవీ. దళిత యువకుడి జీవితాన్ని చిదిమేసిన వ్యక్తి జగన అని అన్నారు. ఆ కేసుకు సంబంధించి ముఖ్యమైన పత్రాలు ఆయన మీడియాకు అందజేశారు. కోడికత్తి శ్రీను వ్యవహారం మాత్రమే కాదని, ఎన్నో విషయాల్లో ఆయన స్వభావం బయటపెట్టుకున్నారని వివరించారు. సమయం వచ్చినప్పుడు ప్రజలు, మీడియా ముందు చెబుతానని వెల్లడించారు. ఆయన మాటల వ్యవహారశైలిని గమనించినవాళ్లు మాత్రం అయితే జనసేన, లేకుంటే బీజేపీలో చేరడం ఖాయమని అంటున్నారు.2014–19 మధ్యకాలంలో అప్పటి చంద్రబాబు ప్రభుత్వానికి ఇంటెలిజెన్స్ చీఫ్‌గా వ్యవహరించారు ఏబీ వెంకటేశ్వరరావు. అయితే జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అనేక ఆరోపణలతో ఆయన్ని సస్పెండ్ చేసింది. గడిచిన ఐదేళ్లు జగన్ ప్రభుత్వంపై పోరాటం చేశారు ఆయన. పదవీ విరమణకు ముందు ఉదయం డ్యూటీలో జాయిన్ అయి సాయంత్రం రిటైర్ తీసుకున్నారు.

# మళ్లీ కీలకంగా సజ్జల

విజయవాడ, ఏప్రిల్ 14, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి ఆ పార్టీ రాజకీయ వ్యవవహారాల కమిటీని పునర్ వ్యవస్థీకరించారు. కీలక నేతగా ఉన్న సజ్జల రామకృష్ణారెడ్డిని చైర్మన్ గా ప్రకటించారు. మరో 33 మంది సభ్యులను ప్రకటించారు. ఈ కమిటీ నిర్ణయాల ద్వారా పార్టీ కార్యక్రమాలు ఖరారు అవుతాయి. నిజానికి వైసీపీలో పొలిటికల్ అడ్వయిజరీ కమిటీ మొదటి నుంచి ఉంది. ఇది ఓ రకంగా పొలిట్ బ్యూరో లాంటిది. కానీ సమావేశాలు జరిగినట్లుగా పెద్దగా సమాచారం బయటకు రాదు. పార్టీ పదవులు ఇవ్వాలనుకున్న సీనియర్లకు ఇందులో సభ్యులుగా నియమించేవారు. అయితే అధికారంలో ఉన్నప్పుడు జగన్మోహన్ రెడ్డితో పాటు సజ్జల రామకృష్ణారెడ్డి తీసుకునే నిర్ణయాలతో పార్టీ కార్యక్రమాలు నడిచిపోయేవి. ఇప్పుడు పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో పీఏసీని ఏర్పాటు చేసినట్లుగా వైసీపీ వర్గాలు చెబుతున్నాయి.పార్టీని నడిపించే ఈ పొలిటికల్ అడ్వయిజరీ కమిటీకి సజ్జల రామకృష్ణారెడ్డిని ఇంచార్జ్ గా నియమించడం ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఓ కోటరీలో ఉండిపోయారని.. ఆ కోటరీకి సజ్జల రామకృష్ణారెడ్డి నేతృత్వం వహిస్తారన్న ఆరోపణలు కొంత కాలంగా వస్తున్నాయి. అయితే జగన్మోహన్ రెడ్డి మాత్రం ఈ ఆరోపణలను పరిగణనలోకి తీసుకోలేదు. మళ్లీ సజ్జల రామకృష్ణారెడ్డికే ప్రాధాన్యం ఇచ్చారు. ఇప్పుడు పార్టీలోని ఆయన వ్యతిరేకులు ఎలా స్పందిస్తారన్నది ఆసక్తికరంగా మారింది. జగన్మోహన్ రెడ్డి ఎక్కువగా బెంగళూరుకే పరిమితమవుతున్నారు. వారంలో రెండు, మూడు రోజులు మాత్రమే తాడేపల్లి నివాసానికి వస్తున్నారు. పార్టీ వ్యవహారాల్లో పాల్గొంటున్నారు. ఈ క్రమంలో సజ్జల రామకృష్ణారెడ్డినే మిగతా అన్ని విషయాలు చూసుకునేందుకు వీలుగా పీఏసీకి కన్వీనర్ పదవి ఇచ్చినట్లుగా భావిస్తున్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు ప్రధాన సలహాదారుగా సజ్జల ఉన్నారు. పార్టీని, ప్రభుత్వాన్ని నడిపించడంలో ఆయన కీలక పాత్ర పోషించేవారు. అయితే ఆయన తీరు వల్లనే పార్టీ ఓడిపోయిందన్న ఆరోపణలు కూడా ఉన్నాయి. కోటరీ పేరుతో జగన్ కు అత్యంత సన్నిహితుడు అయిన విజయసాయిరెడ్డి పార్టీ వీడటంతో సజ్జల రామకృష్ణారెడ్డికి ఎదురు లేకుండా పోయింది. ఆయన పార్టీలో కీలక నేతగా ఉన్నారు. ఆయన చెప్పిందే వేదమని.. జగన్మోహన్ రెడ్డి కూడా ఆయనను కాదనలేని పరిస్థితి వచ్చిందన్న అభిప్రాయం వైసీపీలో వినిపిస్తోంది. విజయసాయిరెడ్డి ఉక్కపోత తట్టుకోలేక బయటకు వచ్చారు.. ఇప్పుడు సజ్జలకు ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఇష్టం లేని మరికొంత మంది నేతలు కూడా బయటకు వస్తారన్న ప్రచారం జరుగుతోంది. జగన్ ను నేరుగా కలవడానికి నేతలకు అవకాశం లేదు. సజ్జల ద్వారానే జరగాలి. ఆయన తమను జగన్ వద్దకు పోనివ్వడం లేదని చాలా మంది ఫీలవుతున్నారు. వీరు బయటకు వచ్చే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్నారు.

# పన్నీర్ సెల్వం కొత్త పార్టీ...

చెన్నై, ఏప్రిల్ 14, (న్యూస్ పల్స్) అన్నాడీఎంకే నుంచి బహిష్కరణకు గురైన తమిళనాడు మాజీ ముఖ్యమంత్రి ఓ. పన్నీర్ సెల్వం కొత్త పార్టీ ఏర్పాటు ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలుస్తోంది. పన్నీర్ సెల్వం రెండు సార్లు తమిళనాడు సీఎంగా పనిచేశారు. 2001లో అక్రమాస్తుల కేసులో జయలలిత అరెస్టయిన సందర్భంగా అనూహ్యంగా తమిళనాడు ముఖ్యమంత్రి పదవి చేపట్టారు. 2016లో జయలలిత ఆస్పత్రిలో ఉండగా మరోసారి సీఎంగా పనిచేశారు ఓపిఎస్. జయలలిత మరణం తర్వాత అనూహ్యంగా సీఎం పదవిని దక్కించుకున్నారు పళనీస్వామి. అప్పటి నుంచి అన్నాడీఎంకేలో.. ఓపిఎస్ వర్సెస్ ఈపిఎస్‌గా నడిచింది. పార్టీనీ దక్కించుకునేందుకు పన్నీర్ సెల్వం చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. జయలలిత మరణం తర్వాత డీఎంకే విజయంతో.. అన్నాడీఎంకే కాస్త ఆదరణ తగ్గింది. ఇదే సమయంలో పార్టీపై పట్టుసాధించి ఏఐఏడీఎంకే చీఫ్‌గా కొనసాగుతున్నారు పళనీస్వామి. ఇద్దరి మధ్య గొడవల కారణంగా.. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని పన్నీర్ సెల్వంను బహిష్కరించారు పళనీ. దాంతో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు.తమిళనాడులో రెండు బలమైన సామాజిక వర్గాలున్నాయి. దేవర్, గౌండర్ సామాజిక వర్గాలే ఏఐడీఎంకే ఓటు బ్యాంక్‌గా ఉన్నా?యి. దేవర్ సామాజిక వర్గానికి చెందిన నేత పన్నీర్ సెల్వం. దీంతో.. ఆయనకు ఏఐడీఎంకేలో అత్యధిక ప్రాధాన్యత ఏర్పడింది. గౌండర్ సామాజిక వర్గానికి చెందిన నేత పళనీస్వామి. ఓపీఎస్ బహిష్కరణతో.. దేవర్ సామాజిక వర్గం ఏఐడీఎంకేకు దూరమైందనే వాదన ఉంది. బహిష్కరణ తర్వాత.. తిరిగి అన్నాడీఎంకేలోకి రావాలని ప్రయత్నించారు పన్నీర్ సెల్వం. కానీ.. పళనీ, ఓపీఎస్ ప్రయత్నాలను తిప్పికొట్టారు. ఇటీవల అన్నాడీఎంకే నుంచి బీజేపీలో చేరిన దేవర్ సామాజికవర్గానికి చెందిన నైనార్ నాగేంద్రన్.. తాజాగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. తమిళనాడులో బీజేపీ–ఏఐడీఎంకే కలిసి పోటీ చేయాలని నిర్ణయించడం, పళనీని సీఎం అభ్యర్థిగా ప్రకటించడం వేగంగా జరిగిపోయాయి.భారతీయ జనత పార్టీతో పొత్తు కారణంగా.. దేవర్ వర్గాన్ని అన్నాడీఎంకేకు దగ్గర చేసుకునేందుకు నైనార్ నాగేంద్రన్ రూపంలో మంచి అవకాశం లభించింది. ఓపిఎస్ రీ ఎంట్రీ ప్రయత్నాలను తీవ్రంగా వ్యతిరేకిస్తున్న ఈపిఎస్.. లెక్క సరిపోతుందని చెప్తున్నారు. ఇటీవల ప్రధాని నరేంద్ర మోదీ పర్యటనలో పన్నీర్ సెల్వంకు అపాయింట్మెంట్ దక్కింది. పళనీ ఒత్తిడితో చివరి నిమిషంలో మోదీ అపాయిట్మెంట్ రద్దయింది.దీంతో ఓపిఎస్ ముందు రెండే ఆప్షన్లు ఉన్నాయి. ఒకటి బీజేపీలో చేరడం, రెండు సొంతంగా పార్టీ ఏర్పాటు చేయడం. బీజేపీతో ఏఐడీఎంకే పొత్తుతో.. కాషాయ పార్టీలో పన్నీర్ చేరేందుకు పళనీ అడ్డుగా ఉన్నారు. ప్రధాని అపాయింట్‌మెంట్‌నే రద్దు చేయించిన పళనీ.. పన్నీర్‌ను బీజేపీలో చేర్చుకుంటే.. పొత్తు నుంచి బయటకు వస్తామని హెచ్చరించినట్లు తెలుస్తోంది. దీంతో బీజేపీ కూడా ఓపీఎస్‌ను లైట్ తీసుకుంటోంది.ఇక చివరి ఆప్షన్‌గా సొంత పార్టీ ఏర్పాటు చేయాలని పన్నీర్ సెల్వం నిర్ణయించుకున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఢిల్లీలో పార్టీ రిజిస్ట్రేషన్ పనుల్లో ఓపిఎస్ తరపు నాయకులు బిజీగా ఉన్నారు. ఇప్పటికే విజయ్ పార్టీతో ఈసారి ఎలక్షన్స్‌లో తమిళనాట ట్రై యాంగిల్ ఫైట్ ఉండే అవకాశం ఉంది. ఇప్పుడు ఓపీఎస్ కూడా పార్టీ పెడితే.. ఓట్లు భారీగా చీలే అవకాశం ఉంది. పన్నీర్ వర్సెస్ పళనీగా తమిళనాడు రాజకీయాలు ఆసక్తికరంగా మారాయి..!

# అమరావతిలో మళ్లీ భూ సేకరణ...

అమరావతి, ఏప్రిల్ 14, రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. రాజధాని అమరావతి పనులు పునః ప్రారంభం అయ్యాయి. కీలక పనులకు టెండర్లను పిలవడానికి సీఆర్డీఏ అధికారులు కసరత్తు చేస్తున్నారు. అటు కేంద్రం సహకారం, ఇటు బ్యాంకుల రుణాలు, మరోవైపు రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు కేటాయిస్తోంది. ఈ నేపథ్యంలో చంద్రబాబు ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకున్నట్టు తెలుస్తోంది. అమరావతి విస్తరణకు మరో 30 ఎకరాలు సేకరించాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు సమాచారం. జధాని అమరావతి రైతులపై మరో పిడుగు పడింది. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి నిర్మాణం కోసం మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించింది. కోర్ కాపిటల్ బయట మరో ముప్ఫయివేల ఎకరాలను భూమిని సేకరించాలని భావిస్తుంది. రాజధాని భవిష్యత్ అవసరాల కోసం ఈ ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నిర్ణయించినట్లు తెలిసింది. ప్రస్తుతమున్న భూములకు అదనంగా మరో ముప్ఫయి వేల ఎకరాల సేకరణ లక్ష్యంగా పెట్టుకున్న ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేస్తుంది.రాజధాని అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు, అవుటర్ రింగ్ రోడ్డు, విమానాశ్రయం, రైల్వే లైన్, పారిశ్రామిక సంస్థల కోసం ఈ ముప్ఫయివేల ఎకరాలను సేకరించాలని నిర్ణయించినట్లు తెలిసింది. ఇందుకోసం రైతులను ఒప్పించి ముప్ఫయి వేల ఎకరాలను సేకరించాలని అధికారులను ఆదేశించినట్లు సమాచారం. ఇప్పటికే రాజధాని రైతులు 29 గ్రామాల పరిధిలో 32 వేల ఎకరాలను ప్రభుత్వానికి ఇచ్చారు. అందులో మొదటి దశ నిర్మాణ పనులు ప్రారంభం కానున్నాయి. ఇప్పటికే ఈ పనుల కోసం టెండర్లను పిలిచి ఖరారు చేశారు.

.1.అమరావతి విస్తరణ కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అదనంగా 30 వేల ఎకరాలను సేకరించాలని యోచిస్తోంది. ఇది అంతర్జాతీయ విమానాశ్రయం, రింగ్ రోడ్లు వంటి భవిష్యత్ ప్రాజెక్టులకు తోడ్పడుతుంది. రాజధాని చుట్టూ భూ సేకరణపై సీఆర్డీఏ కసరత్తు చేస్తోంది.

2.అమరావతి కోర్ క్యాపిటల్ వెలుపల ఉన్న 20కి పైగా గ్రామాల్లో ఈ భూసేకరణ చేపట్టే అవకాశం ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించిన సాధ్యాసాధ్యాలను అధికారులు ప్రాథమికంగా అంచనా వేస్తున్నారు.

3.అమరావతిలో అంతర్జాతీయ విమానాశ్రయం ఏర్పాటుకు టెక్నో-ఫీజిబిలిటీ నివేదిక కోసం ప్రభుత్వం టెండర్లు ఆహ్వానించింది. సాంకేతిక నివేదికను త్వరగా రూపొందించి కేంద్ర పౌర విమానయాన శాఖకు పంపనున్నారు. కేంద్రం నుంచి అనుమతి వచ్చాక తదుపరి చర్యలు తీసుకోనున్నారు. ఎయిర్‌పోర్ట్ కోసం కొత్త సేకరించే భూమిలో స్థలాన్ని కేటాయించే అవకాశం ఉంది.

4.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమరావతిలో ప్రపంచ స్థాయి రైల్వే స్టేషన్‌ను నిర్మించాలని యోచిస్తోంది. ఇది దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్‌లలో ఒకటిగా ఉంటుందని చెబుతున్నారు. దాదాపు 1500 ఎకరాల్లో దీన్ని నిర్మించే అవకాశం ఉంది. భవిష్యత్తు అవసరాల కోసం దీనికి అదనంగా భూమిని కేటాయించే అవకాశం ఉంది.

5.రాజధాని అమరావతిలో ఇప్పటికే ప్రముఖ విద్యాసంస్థలు ఉన్నాయి. భవిష్యత్తులో మరిన్నింటిని స్థాపించే అవకాశం ఉంది. వాటి స్థాపనకు ఇబ్బంది లేకుండా భూసేకరణ చేసి ఉంచాలని ప్రభుత్వం భావిస్తున్నట్టు తెలుస్తోంది.

6.అమరావతి ప్రాంతంలో పరిశ్రమల ఏర్పాటు కోసం రాయితీ ధరలకు భూమిని కేటాయించే అవకాశం ఉంది. ఇందుకోసం ప్రస్తుతం ప్రభుత్వం ఆధీనంలో ఉన్న భూమిని కాకుండా.. కొత్తగా సేకరించిన దాంట్లో ఇవ్వాలని సర్కారు యోచిస్తున్నట్టు సమాచారం.

7.రాష్ట్ర ప్రభుత్వం కూడా అమరావతిలో కొన్ని కొత్త నిర్మాణాలు చేపట్టాలని భావిస్తోంది. అందుకోసం చాలా భూమి అవసరం. అందుకే కొత్తగా భూసేకరణ చేపట్టనున్నట్టు తెలుస్తోంది.

8.అమరావతిని ఒక ఐటీ హబ్‌గా అభివృద్ధి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. అనేక ఐటీ, ఎలక్ట్రానిక్స్ కంపెనీలకు ఇక్కడ అవకాశాలు ఉన్నాయి. వాటికి కూడా భూమి కొరత లేకుండా ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటోంది.

9.కొన్ని నివేదికల ప్రకారం.. అమరావతిలో భూముల ధరలు పెరుగుతున్నాయి. పెట్టుబడిదారులు మళ్లీ ఆసక్తి చూపుతున్నారు. రాబోయే కొద్ది సంవత్సరాలలో ఇక్కడ మరిన్ని కంపెనీలు తమ కార్యకలాపాలను ప్రారంభించే అవకాశం ఉంది.

ప్రధాని నరేంద్ర మోదీ శంకుస్థాపన చేసిన తర్వాత పనులు వేగం అందుకున్నాయి. అయితే ప్రస్తుతం ఉన్న 32 ఎకరాలు సరిపోదని భావించిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వం కోర్ కాపిటల్ బయట వైపు మరో ముప్ఫయి వేల ఎకరాలను సేకరించేందుకు సిద్ధమయింది. దీంతో రైతుల గుండెల్లో పిడుగు పడినట్లయింది. రైతులను ఒప్పించే బాధ్యత ప్రస్తుతానికి అధికారులపై ఉంచారు. వారికి నచ్చ చెప్పి రాజధాని అమరావతి ప్రాంతంలో ప్లాట్లు ఇస్తామని చెప్పడంతో పాటు రాజధాని అభివృద్ధికి సహకరించాలని కోరనున్నారు. మరి రైతులు ఏ మేరకు సహకరిస్తారన్నది చూడాల్సి ఉంది.

## సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం

## జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సంగారెడ్డి:భీంరావ్ రాంజీ అంబేద్కర్ /డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 134వ జయంతిని పురస్కరించుకుని సోమవారం నాడు జిల్లా పోలీస్ కార్యాలయంలో అంబేద్కర్ గారి ఫోటోకు పూలమాల వేసి అనంతరం పాత బస్టాండ్ సమీంలోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్,ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రత్న, ప్రముఖ భారతీయ న్యాయవాది,ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, అంటరానితనం నిర్మూలనకు కృషి చేసిన మహనీయుడు, స్వతంత్ర భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి, రాజ్యాంగ శిల్పి, అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన అవిశ్రాంత కృషి మరియు సమ్మిళిత సమాజాన్ని నిర్మించడంలో ఆయన కృషి అందరికీ స్ఫూర్తిదాయకం అని, ఆ మహనీయులను స్మరిస్తూ.. మాతృదేశానికి మన వంతు సేవ చేయడమే వారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు,యువత అంబేద్కర్ జీవితం మరియు బోధనల నుండి ప్రేరణ పొంది, రాజ్యాంగంలో పొందుపరచబడిన సమానత్వం, స్వేచ్ఛ మరియు సోదరభావం యొక్క విలువలను నిలబెట్టడానికి కృషి చేయాలని అన్నారు. అంబేద్కర్ జయంతి వేడుకలు శాంతియుతంగంగా జరుపుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు,ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ ఎ.సంజీవరావ్, ఎఆర్.డియస్పీ నరేందర్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ రమేష్, ఆర్.ఐ.లు రాజశేఖర్ రెడ్డి, డానియోల్, యస్.బి. ఎస్ఐ యాదవ రెడ్డి, డీసీఆర్బీ ఎస్ఐ బక్కయ్య, మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## వారి జాడ కష్టమేనా

మహబూబ్ నగర్, ఏప్రిల్ 14,శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగిన యాభై రోజులు దాటుతున్నప్పటికీ ఇంకా మృతదేహాల ఆచూకీ లభించలేదు. సహాయక బృందాలు నిరంతరం శ్రమిస్తున్నా ఫలితం లేకుండా పోతుంది. ఎవరు ఏమీ చేయలేని పరిస్థితి. దేశంలో పేరుగాంచిన సంస్థలు రెస్క్యూ ఆపరేషన్ లో పాల్గొంటున్నా ఆశించిన స్థాయిలో పురోగతి లేదు. ఆరుగురి ఆచూకీ కోసం ఇంకా వెదుకులాట కొనసాగుతూనే ఉంది. పన్నెండు బృందాలు నిరంతరం శ్రమిస్తున్నప్పటికీ ముందడగుపడటం లేదు. దీంతో లోపల చిక్కుకుపోయిన కార్మికుల కుటుంబాలు మాత్రం తమ వారి మృతదేహాలయినా దొరుకుతాయా? లేదా? అన్న అనుమానం వారిలో బయలుదేరి ఆందోళన వ్యక్తమవుతుంది.ఫిబ్రవరి 22వ తేదీన శ్రీశైలం ఎడమ కాల్వ టన్నెల్ లో ప్రమాదం జరిగింది. అందులో ఎనిమిది మంది చిక్కుకోగా అందులో రెండు మృతదేహాలను మాత్రమే ఇప్పటి వరకూ బయటకు తీసుకురాగలిగారు. 42 మంది ప్రాణాలతో బయటపడినా లోపల ఎనిమిది మంది సజీవ సమాధి అయ్యారు. మార్చి 9వ తేదీన ఇంజినీర్ గురుప్రీత్ సింగ్ మృతదేహం లభించింది. మార్చి 25న మరో ఇంజినీర్ మనో జ్ కుమార్ మృతదేహాన్ని బయటకు తేగలిగారు. మిగిలిన ఆరు మృతదేహాలు మాత్రం చిక్కడం లేదు. సహాయక బృందాలు మొత్తం మూడు షిఫ్ట్ లలో పనిచేస్తున్నప్పటికీ ఇప్పటికి కూడా సహాయక చర్యలు పూర్తి కాకపోవడంపై కార్మికుల బంధువులు పెదవి విరుస్తున్నారు.అయితే టీబీఎం మిషన్ శకలాల తరలింపు దాదాపు పూర్తి కావచ్చిందని అధికారులు తెలిపారు. ఇప్పటి వరకూ 173 మీటర్ల వరకూ శిథిలాలను తొలగించామని, మిగిలిన ఎనభ మీటర్ల దూరంలోనే మృతదేహాలు ఉండవచ్చని సహాయక బృందాలు చెబుతున్నాయి. అక్కడకు వెళ్లాలంటే టన్నెల్ పైభాగం నుంచి నీటి ఊట వస్తుండంతో చర్యలకు ఆటంకంగా మారింది. డీ1 , డీ2 పాయింట్లుగా గుర్తించిన సహాయక బృందాలు ఒక్కొక్కటిగా తొలగించుకుంటూ నెమ్మదిగా ముందుకు సాగుతున్నాయి. మట్టి, రాళ్లతో పాటు నీరు ఉబికి వస్తుండటంతో ప్రమాదకరంగా ఉన్న పరిస్థితుల మధ్య తవ్వకాలు జరపాలంటే కష్టంగా మారిందన్నది అధికారుల అభిప్రాయం. మిగిలిన ఆరుగురి మృతదేహాల కోసం గత కొద్దిరోజులుగా అన్వేషణ కొనసగుతుంది. పన్నెండు సంస్థలకు చెందిన రెస్క్యూ సిబ్బంది మూడు షిఫ్ట్ లలో నిరంతరం పనిచేస్తున్నారు. వీరికి జిల్లా యంత్రాంగంతో పాటు సిబ్బంది కూడా సహకరిస్తున్నారు. ఎలాగైనా మృతదేహాలను వెలికి తీసి బంధువులకు అప్పగించాలన్న ప్రభుత్వ నిర్ణయంతో రెస్క్యూ ఆపరేషన్ కొనసాగుతుంది. టన్నెల్ లో ఉన్న ప్రమాదకరమైన పరిస్థితులతో పాటు వివిధ రకాల ఆటంకాలు ఎదురవుతుండటంతో అడ్డంకిగా మారుతుందని సహాయక బృందాలు చెబుతున్నాయి. అనేక సమస్యలు నిత్యం ఎదురవుతున్నప్పటికీ మొక్కవోని ఆత్మవిశ్వాసంతో సహాయక బృందాలు మృతదేహాల వెలికితీతనే లక్ష్యంగా పెట్టుకుని పనిచేస్తున్నాయి.ప్రభుత్వం ఈ ఆపరేషన్ కోసం ప్రత్యేక అధికారిగా శివశంకర్ ను నియమించింది. ఒకవైపు సహాయక బృందాలను సమన్వయం చేసుకుంటూ మరొక వైపు ప్రభుత్వంతో నిత్యం చర్చలు జరుపుతూ తగిన సూచనలు చేస్తూ సహాయక చర్యలను కొనసాగిస్తున్నారు. అయితే గత మూడు రోజుల నుంచి సహాయక చర్యల్లో వేగం పెరిగినట్లు ప్రత్యేక అధికారి శివ శంకర్ తెలిపారు. ఎంత ఖర్చయినా సరే మృతదేహాలు లభ్యమయ్యేంత వరకూ సహాయక చర్యలు కొనసాగుతాయని తెలిపారు. బంధువులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మృతదేహాలను త్వరలోనే వారికి అప్పగించేందుకు తాము నిరంతరం ప్రయత్నిస్తున్నామని అధికారులు చెబుతున్నారు.నిపుణుల సూచనలతోనే సహాయక చర్యలు కొనసాగుతున్నాయి.

# రాజ్యాంగ ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి

## టీజీఐఐసి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా/సదాశివపేట:భారతరత్న రాజ్యాంగ నిర్మాత డాక్టర్
బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా టీజీఐఐసి చైర్మన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి వారు దేశానికి చేసినటువంటి సేవలను కొనియాడినారు.మరియు అగ్రవర్ణము అట్టడుగు వర్ణము అనేటువంటి తేడా లేకుండా అందరికీ రాజ్యాంగం యొక్క ఫలాలు అందించిన మహోన్నత వ్యక్తి రాజ్యాంగబద్ధంగా అందరికీ కూడా పరిపాలన వ్యవస్థలో పాలుపంచుకునే అవకాశం కల్పించిన మహనీయుడు బిఆర్ అంబేద్కర్ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు గోంగులూరు ప్రభు , సి డి సి చైర్మన్ రామ్ రెడ్డి,పట్టణ కాంగ్రెస్,అధ్యక్షుడు మునిపల్లి సత్యనారాయణ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చాట్ల సిద్దన్న,మార్కెట్ కమిటీ డైరెక్టర్ చిరుమాజీ వైస్ చైర్మన్ పిల్లోడి విశ్వనాథం,మాజీ కౌన్సిలర్ లు ,అరుణ్ కుమార్,శంకర్ గౌడ్,గుండు రవి కుమార్,నాగరాజు గౌడ్ ఆత్మ కమిటీ డైరెక్టర్ లు,రాములు గౌడ్,సాబేర్,మంజీర రైతు సమాఖ్య అధ్యక్షుడు తుమ్మలపల్లి పృథ్వీ రాజ్,కాంగ్రెస్ నాయకులు, విష్ణు వర్ధన్ రెడ్డి,శరత్ చంద్రగుప్త,ముగిటిభరత్,విరన్నస్వామి,రఘువేంధర్,వాజిద్,తుకారాం,లడ్డు,వెంకన్న,జావేద్,మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# అంబేద్కర్ దేశానికి అందించిన సేవలు త్యాగాలు మరువలేనివి

## సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14(ప్రజాబలం)సంగారెడ్డి** జిల్లా/సంగారెడ్డి నియోజకవర్గంలో వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొన్న సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ రక్తదానాన్ని ప్రారంభించి దివ్యాంగులకు నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే అంబేద్కర్ జయంతి సందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలు, త్యాగాలను చింతా ప్రభాకర్ స్మరించుకున్నారు,కంది మండలం ఇంద్రకరణ్ సదాశివపేట నందికంది, పెద్దాపూర్ గ్రామాలలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళర్పించిన ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ఇంద్రకరణ్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు,అనంతరం దివ్యాంగులకు నిత్యవసర సరుకులు ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు,పెద్దాపూర్ గ్రామంలో అంబేద్కర్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన చలివేద్రాన్ని స్థానికులతో కలసి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ ప్రారంభించారు,కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి, నాగరాజు గౌడ్, మాజీ ఎంపీటీసీ శ్రీనివాస్, మల్లేశం మహిపాల్ శ్రీనివాస్ ,విష్ణు, సాయిల్ ,వర్ధన్ రెడ్డి ,మోహన్ రావు, రాజు, వెంకటేశం కృష్ణ, ప్రభు గౌడ్, జలేధర్, అశ్విన్, శ్రీకాంత్ , విష్ణు వర్ధన్ తదితరులు పాల్గొన్నారు...



# కనుల పండుగగా శిరిడి సాయి లక్ష్మి మహా యజ్ఞం





**ముషీరాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** హైదరాబాద్, ఎప్రిల్ 2025 షిరిడి సాయి -లక్ష్మి మహా యజ్ఞం ఆదివారం హైదరాబాద్ ఎన్టీఆర్ స్టేడియంలో ఘనంగా నిర్వహించారు. ఈ మహా యజ్ఞం గత 26 సంవత్సరాలు షిరిడిలో నిర్వహించానని.. ఈ ఏడాది మొట్టమొదటిసారి హైదరాబాదులో నిర్వహించినట్టు శ్రీ సాయి భక్త లక్ష్మీ భాయ్ షిండే ట్రస్ట్ -షిరిడి మేనేజింగ్ ట్రస్టీ (లక్ష్మీబాయి షిండే ముని మనవడు అరుణ్ షిండే గైక్వాడ్ పాటిల్ తెలిపారు. 999 హెూమగుండాలని ఏర్పాటు చేసి నిర్వహించిన ఈ మహా యజ్ఞంకు సాయి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. షిరిడి సాయిబాబా లక్ష్మీబాయికి స్వయంగా ఇచ్చిన 9 నాణ్యాలను ఈ సందర్భంగా ఆయన ప్రదర్శించారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అనంతరం వేలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి మాజీ మంత్రి గీతారెడ్డి కూడా హాజరై, ఆసిస్సులు పొందారు. శైలజ మా షిండే గైక్వాడ్ పాటిల్ గీతారెడ్డి తో పాటు నగరంలోని వివిధ సాయి మందిరాల నుండి వచ్చిన పెద్దలను ఘనంగా సత్కరించారు.

# ఘనంగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 14:** మందమర్రి మార్కెట్ ఆర్టీసీ బస్టాండ్ లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి నిర్వహించారు. ముందుగా కేక్ ను మాదిగ హక్కుల దండోరా పట్టణ కన్వీనర్ కొలుగూరి విజయకుమార్, బీసీ సంఘం పట్టణ అధ్యక్షులు సకినాల శంకర్ కట్ చేశారు. అనంతరం పండ్లు అమ్ముకుంటూ తన బిడ్డల్ని ఉన్నత చదువులు చదివించిన బండారి చంద్రయ్య ను ఘనంగా సత్కరించారు. ఈకార్యక్రమంలో ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గాండ్ల సంజీవ్, మాజీ అధ్యక్షులు గజ్జల చందర్, ప్రెస్ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ ఉప్పులేటి నరేష్, ఆటో డ్రైవర్ యూనియన్ అధ్యక్షులు మొయ్య రాంబాబు, మాదిగ హక్కుల దండోరా కోకన్వీనర్లు సుద్దాల జనార్ధన్, దరిపల్లి కనకయ్య, బత్తుల సరిత, బొడ్డు వినోద, దాసరి సమత, దరిపెల్లి స్వరూప రాణి, బీసీ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కొండిల్ల శ్రీనివాస్, తుంగ పిండి ఉపేందర్, బచ్చుల నరసయ్య, గట్ల సారంగపాణి, ఆడెపు వేణు, లెక్చరర్ రాజేశం, సోమరపు సామ్యూల్, కనకరాజ్, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు గజ్జలి లక్ష్మణ్, మొగురం సుమన్, నూనె వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ ప్రదాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ -మందమర్రి పట్టణ ఎస్సై శివనీతి రాజశేఖర్



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకుని సోమవారం మందమర్రి పోలీస్ స్టేషన్ లో అంబేద్కర్ వేడుకలను ఘనంగా జరిపారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ శివనీతి రాజశేఖర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం స్ఫూర్తితో మనమంతా కలిసి మెలిసి ముందుకు సాగాలన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు అనేక హక్కులు కల్పించిన గొప్ప మానవతావాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది దాసరి శ్రావణ్, కొడప్ప గోపాల్, విశ్వనాథ్, రాజేందర్, ప్రశాంత్, తిరుపతిరెడ్డి లు పాల్గొన్నారు.

## పెద్దంపల్లి గ్రామంలో జన వికాస ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు



**అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 14** పెద్దంపల్లి గ్రామంలో బాలవికాస స్వచ్ఛంద సేవ సంస్థ ఆధ్వర్యంలో సోమవారం రోజున దొడ్డె లావణ్య-సుధాకర్ సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన గ్రామ కార్యదర్శి ప్రదీప్ మాట్లాడుతూ బాలవికాస ఆధ్వర్యంలో అనేక సేవా కార్యక్రమాలలో భాగంగా బాటసారుల దాహాన్ని తీర్చేందుకు బాలవికాస సంస్థ మహిళలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని ఇలాంటి కార్యక్రమం మా గ్రామంలో ప్రతి సంవత్సరం నిర్వహించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో బాలవికాస జమ్మికుంట సెంటర్ మేనేజర్ పబ్బు సులోచన కోఆర్డినేటర్ స్వాతి, మామిడి తిరుపతిరెడ్డి,ఎగితే కుమార్ వందలాది మంది మహిళలు పాల్గొన్నారు.



**గోషామహల్ ప్రజాబలం ప్రతినిధి:** గోషామహల్ నియోజకవర్గంలో గోషామహల్‌లో డా॥ బిఆర్ అంబెద్కర్ జయంతి సందర్భంగా గోషామహల్‌లో డా॥ బిఆర్ అంబెద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యాక్షుడు ఎస్.ధన్‌రాజ్ ,జిత్తు , వెంకటేష్, యోగేష్ , గణేష్ , సాయి తదితరులు

## సీతారాముల చంద్ర రథోత్సవం. భారీగా తరలివచ్చిన భక్తులు. సీతారాములను దర్శించుకున్న మల్కాజ్గిరి ఎంపీ ఈటల.



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 14.** అపర భద్రాద్రిగా పేరుగాంచిన శ్రీ సీతారాముల బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం రోజున రాత్రి 9 గంటలకు సీతారాముల చంద్ర రథోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా నలుమూలల నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమానికి మల్కాజ్గిరి ఎంపీ ఈటల రాజేందర్ సోమవారం రోజున శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో కంది సుధాకర్ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు ఎండ కాలం దృష్టిలో పెట్టుకుని చలువ పందిల్లు నీటి వసతి కల్పించారు. జమ్మికుంట రూరల్ సీఐ ఆధ్వర్యంలో పోలీసులు భద్రత ఏర్పాట్లను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు, సిబ్బంది, ఇల్లందకుంట ఎస్సై ఎన్ రాజకుమార్, వీణవంక ఎస్సై తోట తిరుపతి సిబ్బంది పాల్గొని ఇలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.



## అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరణకు తరలి వెళ్లిన కాంగ్రెస్ నాయకులు







**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ప్రతినిధి ఏప్రిల్ 14** : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని ఐ.బి.చౌరస్తాలో ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,ఐటీ శాఖ మంత్రి దుర్భిల శ్రీధర్ బాబు మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు, ఆవిష్కరణకు తరలిన కాంగ్రెస్ పార్టీ మండల,పట్టణ నాయకులు ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... మంచిర్యాల జిల్లాకేంద్రంలో 300 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మితమవుతున్న ప్రభుత్వ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులను.జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో జిల్లాలో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన కొరకు బయలుదేరిన నాయకులు.ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మండల అధ్యక్షుడు పింగళి రమేష్,పట్టణ అధ్యక్షుడు ఎండీ ఆరిఫ్,మాజీ కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్ చెల్లా నాగభూషణం, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నలిమేల రాజు లక్షెట్టిపేట మండల,మున్సిపాలిటీ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రజల పెద్ద ఎత్తున తరలి వెళ్ళరు.

## రాజ్యాంగ నిర్మాత కు ఘన నివాళులర్పించిన ఆంధ్రపు సుదర్శన్ శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రాథనా కార్యదర్శి





**అంబర్‌పేట్ ప్రజాబలంప్రతినిధి:** హైదరాబాద్ 14-4-2025 సోమవారం డా.బీ ఆర్ అంబెడ్కర్ 134వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసిన ఘనంగా నివాళులర్పించారు లిరాజ్ కుమారి అల్వాల్ ,చందన అల్వాల్,డాక్టర్ రాజా డబ్బు, అధికారం ,కులం, మతం అన్ని రంగాల్లో పెత్తనం చెలాయిస్తున్న నేటి పరిస్థితుల్లో అంబెడ్కర్ ఆశయాలను మరింత నిబద్ధతతో అమలు చేయాల్సిన అవసరాన్ని చెబుతున్నాయి.రాజకీయాలు వ్యాపారంగా మారిపోయాయి. పార్టీలు పేద ,బడుగు, బలహీన వర్గాలను ఓటు బ్యాంకుగా మాత్రమే గుర్తిస్తున్న నేపథ్యంలో రాజనీతి దార్శనికుడు,బడుగుల ఆశాజ్యోతి, బహుజనుల దేవుడు బాబాసాహేబ్ అంబేద్కర్ సిద్ధాంతాలను ,ఆశయాలను మరింత ముందుకు తీసుకెళ్లాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారు అన్నారు.

శివసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్, గ్రేటర్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు గౌటె గణేష్, తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి గోపి నర్సింగరావు ఓరుగంటి వెంకటయ్య నర్సింహులు బాలకృష్ణ ,మాచెర్ల అర్జున్ కొత్త సంపత్ దినేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలు



**అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 14** హుజురాబాద్ హెడ్ పోస్ట్ ఆఫీస్ లో బాబాసాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అమర్నాథరెడ్డి హుజురాబాద్ పోస్ట్ మాస్టర్ మాట్లాడుతూ సమసమాజ స్థాపన మహిళా హక్కులు, ఉద్యోగుల పనినీ 12 గంటల నుండి 8 గంటల వరకు ఉండాలని కార్మిక చట్టాలను తీసుకొచ్చారు,పెన్షన్ స్కీమ్ ను అదే విధంగా ఓటు హక్కు అందరికీ కల్పించారు,భారత రాజ్యాంగాన్ని రచించి, మానవ హక్కులు,న్యాయావ్యవస్థ, అడ్మినిస్ట్రేషన్, పోలీస్ వ్యవస్థ ను, రాజకీయ వ్యవస్థ ను ఏర్పాటు చేశారని,అంబేద్కర్ ప్రపంచ మేధావిగా కీర్తిస్తూ అతని సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎస్సీ ఎస్టీ తపాల సంక్షేమ సంఘం డివిజన్ కార్యదర్శి మోలుగూరి శ్రీనివాస్ హుజురాబాద్ ఎన్ ఎఫ్ పి బ్రాంచ్ సెక్రటరీ రజనీకాంత్ మొలంగూరు ఎస్ పి ఎం తిరుమలేష్ సైదాపూర్ సబ్ పోస్ట్ మాస్టర్ రాకేష్ రెడ్డి,కె సందీప్,ఎం స్వామి,బి సతీష్,ఏ సత్యం,ఎం రాజేష్,వి రాము, బొడ్డు సారయ్య, దళిత సంఘాల నాయకులు హాజరయ్యారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### చీకట్లను చీల్చి వెలుగు నింపిన భారత రాజ్యాంగ సృష్టికర్త

### బహుజనులకు హక్కులు సాధించిన మహనీయుడు అంబేద్కర్

### అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 14 :** భారత దేశ ప్రజల జీవితాల్లో చీకట్లను చీల్చి వెలుగు నింపిన భారత రాజ్యాంగ నిర్మాత, బడుగు,బలహీన వర్గాలకు హక్కులు సాధించిన మహనీయుడు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని పట్టణ అధ్యక్షులు తొగరు రాజు పేర్కొన్నారు. 134 వ జయంతిని సోమవారం ఉత్కూర్ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి అంబేద్కర్ యువజన సంఘం,పలు రాజకీయ పార్టీలు,కుల సంఘాలు,గిరిజన, యూత్ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు.జై భీమ్ నినాదాలతో ఉత్కూర్ చౌరస్తా దద్దరిల్లింది. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తొగరు రాజు మాట్లాడుతూ...అంబేద్కర్ అంటే అందరివాడని, ప్రతి ఒక్కరికీ హక్కులు కల్పించిన మహనీయుడన్నారు.భారత రాజ్యాంగ నిర్మాతగా అంబేద్కర్ సేవలు మరువలేనివని కొనియాడారు.ఉత్కూర్ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ చేశారు. పలువురు ప్రభుత్వ ఉద్యోగులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వందనం చేశారు. ఇటిక్యాల,శాంతపూర్, ఉత్కూర్ యూత్ ల ఆధ్వర్యంలో పాత బస్ స్టాండ్ మీదుగా ఉత్కూర్ చౌరస్తా వరకు భారీ ర్యాలీతో 'జై భీం' అంటూ నినాదాలు చేశారు. అంబేద్కర్ యువజన సంఘం మాజీ ప్రధాన కార్యదర్శి ఆకెనపల్లి శిల్పతి మంచిర్యాల నుంచి లక్షెట్టిపేట్ వరకు ప్రజలకు రాజ్యాంగం పై అవగాహన కల్పిస్తూ చేసిన పాదయాత్ర శాంతపూర్,ఇటిక్యాలలో ఘనంగా స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, ఇటిక్యాల కార్యదర్శి అడ్లూరి శివకుమార్,రాష్ట్ర నాయకులు దమ్మ నారాయణ,జిల్లా నాయకులు మాలెం చిన్నన్న,లింగంపల్లి వెంకటేష్,సీనియర్ నాయకులు తొగరు కాంతయ్య,గోల్కొండ సత్తయ్య,భూపెల్లి మల్లేష్, మండల ఉపాధ్యక్షులు భైరం లింగన్న,గంగారాం,పెట్టెం తిరుపతి,నిమ్మ రత్నాకర్, సత్యం,లక్ష్మణ్,కండె మొగిలి,చెన్న కిరణ్, స్వామి,తిరుపతి,పెట్టెం కొమురయ్య,సప్ప రవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ రాజ్యాంగం స్ఫూర్తితో ముందుకు సాగాలి

### ఆర్పిఐ (ఆథవాలే) జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి




**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 14:**డాక్టర్, బి ఆర్ అంబేద్కర్ గారి 134 వ జయంతిని ఆర్పిఐ (ఎ) పార్టీ జిల్లా అధ్యక్షులు గుడికందుల తిరుపతి ఘనంగా నిర్వహించారు. మందమర్రి మార్కెట్ లో సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంచారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి తిరుపతి మాట్లాడుతూ, దేశ ప్రజలను దృష్టిలో పెట్టుకొని ప్రజలకు రాజ్యాంగబద్ధంగా రావలసిన హక్కులు, మరియు రాబోయే భావితరాలకు, బంగారు బాటలు వేసి, ప్రజలకు మార్గదర్శకాలు రచించిన, మహనీయులు, ప్రపంచ దేశాల్లో అత్యంత మేధావులలో ఒకరైన భారతరత్న, అవార్డు గ్రహీత బాబాసాహెబ్, డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ అని కొనియాడారు, బీమా భాయ్, రామ్ జీ గార్ల సంతానంగా జన్మించి ఎన్నో ఉన్నతమైన చదువులు చదివి అంటరానితనాన్ని రూపుమాపడమే కాకుండా కుల నిర్మూలన అంతమయ్యేలా పోరాటం చేశారని ఇంకా ఇలాంటి అనేక సమస్యలపై ప్రజలకు విముక్తిని కల్పించారు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రజలంతా ఏకతాటిగా నిలబడి రాజ్యాంగాన్ని కాపాడుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు అంతేకాకుండా కేవలం అంబేద్కర్ జయంతులకు వర్ధంతులకు వచ్చి చిత్రపటాలకు పూల మాలలు లేసి స్మరించుకోవడమే కాకుండా నిరంతరం ఆయన ఆశయాలను ఆలోచనలను మనమంతా పాటించాలని, అప్పుడే నిజమైన అంబేద్కర్ వారసులమని ప్రజలకు సూచనలు చేశారు, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, పులిపాక శ్రీనివాస్, జిల్లా ఇన్చార్జ్, ధర్మపురి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు, ఎం. డి. యాకుబ్ కార్యదర్శి, భారతపు తిరుపతి సీనియర్ నాయకులు, కర్రేవుల బానేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

### దేవరుప్పుల మండల కేంద్రంలో ఉద్రిక్తత

జనగామ దేవరుప్పుల మండల కేంద్రంలో ఉద్రిక్తత నెలకొంది. పోలీసుల పహరలో అంబేద్కర్ విగ్రహవిష్కరణ కు ఏర్పాట్లు జరిగాయి. ఇంత మంది పోలీసులు ఎందుకంటూ కుల సంఘాలు మండిపడ్డాయి. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు చేతుల మీదుగా అంబెద్కర్ విగ్రహావిష్కరణ చయొద్దంటూ పోలీసులు అడ్డుకుంటున్నారు.

## అంబేద్కర్ జయంతి రోజున మహిళల నిరసన

### బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలి

### మాలకుల సంఘం అధ్యక్షులు పెండెం రాజు



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ ఏప్రిల్ 14 :** మహాలక్ష్మి వాడలో బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని మాల కుల సంఘం అధ్యక్షులు పెండెం రాజు డిమాండ్ చేశారు. సోమవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి సందర్భంగా లక్షెట్టిపేట పట్టణంలోని మాల కుల సంఘం ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా మహాలక్ష్మి వాడ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానిక పూలమల వేసి నివాళి అర్పించడం జరిగింది.అనంతరం ఎక్సైంజ్ అధికారులకు బెల్ట్ షాపులపై చర్యలు తీసుకోవాలని మాల కుల సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాల కుల సంఘం ప్రధాన కార్యదర్శి గరిసె రవీందర్, గౌరవ అధ్యక్షులు గుంపుల మల్లయ్య,అధికార ప్రతినిధి మినుముల శాంతి కుమార్,కోశాధికారి మినుముల వేణు,ఉపాధ్యక్షులు తొగరి అశోక్,బన్న శీను,పెండెం శాంతయ్య,గుంపుల శీను, మామిడి తిరుపతి,కార్యవర్గ సభ్యులు సట్టా రాజ్ కుమార్, గుంపుల కిరణ్,రాపల్లి కృష్ణ,గౌరవ సలహాదారులు తొగరి ప్రభాకర్,గుంపుల మల్లయ్య, పెండెం పెద్ద లింగయ్య,కోళ్ల బాపు, బొల్లం మనోహర్,రాపల్లి సత్యనారాయణ,రాపల్లి భగవాన్ దాస్,పెండెం పోశం,సభ్యులు మినుముల శీను,పెండెం సర్దార్,పెండెం శ్రావణ్,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు




**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 14** రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ (ఏఐఆర్ఎఫ్) జమ్మికుంట శాఖ నందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 134 వ జయంతి ఉత్సవమును బ్రాంచి సభ్యుల సమక్షమున రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు డి రాజేశ్వర్,కార్యదర్శి ఆదేశాల మేరకు మొయినుద్దీన్ ల అనుమతి తో తాప్రా జమ్మికుంట శాఖ అధ్యక్షులు జి చంద్రయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగినది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాబా సాహెబ్ భీమ్ రావ్ అంబేద్కర్ జీవిత విశేషాలు,విద్య నేర్చుకున్న విధానం ఆయన అనుభవించిన కష్టాలు సాధించిన విజయాల గురించి వివరించారు. బ్రాంచి కార్యనిర్వాహక కార్యదర్శి ఎస్ మల్లేశం మాట్లాడుతూ అంబేద్కర్ ఉద్యమాలు,రాజ్యాంగ రచన, ప్రతి ఒక్క పౌరుడు రాజ్యాంగం లోని కొన్ని విషయాల పరిజ్ఞానాన్ని కలిగి ఉండాలని మరియు కనీసం రాజ్యాంగ ప్రతిని ప్రతి ఒక్కసారి దగ్గర కలిగి ఉండాలని, ప్రతి భారతీయుడు లింగ వివక్ష లేకుండా విద్యను అభ్యసించాలని,విద్యతోనే అన్ని సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వే పెన్షనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గ సభ్యులు టి వెంకటస్వామి, ఎండి మోయినుద్దీన్, ఎండి ఖాజా మొయినుద్దీన్, ఎండి ఖాదర్ ఖాన్, ఎస్ రాజయ్య, బి సాంబయ్య లతో పాటు పలువురు రిటైర్ ఉద్యోగులు పాల్గొన్నారు.

## కెవిఎల్ నరసింహారావు లీగల్ అడ్వైజర్ మూవీ ఆర్టిస్ట్ మా మూవీ ఆర్టిస్ట్ నరసింహారావు సన్మానం చేసిన టిల్లు రమేష్



**ప్రజబలం ప్రతినిధి ఏప్రిల్ 14 హైదరాబాద్:**తీర్పు సినిమా సినిమాలో నటించిన కెవిఎల్ నరసింహారావు లీగల్ అడ్వైజర్ మూవీ ఆర్టిస్ట్ ఇ సినిమాలో ఫుల్ లెంగ్త్ జడ్జి పాత్రలో నటించిన కెవిఎల్ నరసింహర్ కు సన్మానం చేసిన టిల్లు రమేష్ అభినందనలు చెప్పారు. సందర్భంగా టిల్లు రమేష్ మాట్లాడుతూ తీర్పు సినిమా మంచి విజయం సాధించాలని మరియు కె వి ఎల్ నరసింహారావు కి మరెన్నో పాత్రలలో నటించే అవకాశం రావాలని మనస్ఫూర్తిగా కోరుకున్నారు.

## బిజెపి పార్టీ నాయకులు డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు




బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు అధ్వర్యంలో డాక్టర్ బిఆర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకలను సోమవారం ఈ సందర్భంగా లక్షెట్టిపేట పట్టణ కేంద్రంలో ఉత్కూర్ చౌరస్తాలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జయంతి వేడుకల్లో బిజెపి నాయకులు పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమల వేసి నివాళి అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు వీరమల్ల హరి గోపాల్ రావు, తమ్మినేని శ్రీనివాస్,రమేష్ జైన్, శివశంకర్,సామ వెంకటరమణ, తగరపు గంగన్న,రాజ గురువయ్య, కోమాకుల రవి,వెంబడి వెంకటేష్,రాకేష్,మంద రాజేందర్,సురేష్,రాజేష్, తదితరులు పాల్గొన్నారు

## మైత్రి కన్సల్టేషన్ ఆద్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

### అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి : (గుర్రం రవికుమార్ బుల్లెట్ రవి)..




**కూకట్ పల్లి (ప్రజా బలం) ఏప్రిల్ 14 :** కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని ఉషాముళ్ళ పూడి కమాన్, అల్లూరి సీతారామరాజు విగ్రహం వద్ద మైత్రి కన్సల్టేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్135వ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం మైత్రి కన్సల్టేషన్ ఆద్వర్యంలో రెండు వేల మందికి మజ్జిగను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దళిత సంఘం నాయకుడు గుర్రం రవికుమార్ (బుల్లెట్ రవి) మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీల తోపాటు అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లను కల్పించాలని సూచించడం ఆయన ముందు చూపుకు నిదర్శనం అని అన్నారు. దళిత రత్న పి.ఎల్ ప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, అంబేద్కర్ జయంతి సందర్భంగా మజ్జిగను పంపిణీ చేసిన మైత్రి కన్సల్టేషన్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు నజీర్ భాయ్, రాహుల్ ప్రదీప్, మహేష్ కుమార్, అర్జున్, సభ్యులు, కాలనీ వాసులు పెద్దఎత్తున పాల్గొని నివాళులు అర్పించారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

### ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి




**ప్రజాబలం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 14:** దళితులు గిరిజనులు వెనుకబడిన కులాల వారి కి హక్కులు కల్పించి సార్వభౌమాధికారాన్ని దక్కించేందుకు అనుగుణంగా రాజ్యాంగాన్ని రూపొందించిన శిల్పి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి కొనియాడారు. సోమవారం అల్వాల్ లోని వెంకటాపురం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్థాయిలో షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలకు పట్నం మహేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన గావించి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహాలను పెట్టుకోవడం కాదని ఆయన ఇచ్చిన రాజ్యాంగంలోని అంశాలను పాటిస్తూ వారి అడుగుజాడలలో నడవాలని అన్నారు. ఈరోజు యావత్ భారతదేశం ఆయన దేశానికి అందించిన సేవలను స్మరించుకుంటుందన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం లోని రిజర్వేషన్ల ద్వారా సమాజంలో సమానత్వం కల్పించారు.

తెలంగాణ సాంస్కృతిక సారధి అధ్యక్షురాలు గుమ్మడి వెన్నెల మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలలో ముఖ్యమైనది కుల మత నిర్మూలన గావించిన సమ సమాజాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని ఆమె అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందించిన రాజ్యాంగంలోని రిజర్వేషన్ల వలన ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు కూడా రాజకీయ వ్యాపార ఆర్థిక రంగాలలో ఉన్నత స్థానాలలో ఉన్నారన్నారు. వెంకటాపురం గడ్డమీద ఎంతోమంది వివిధ వర్గాలలో నాయకులుగా ఎదిగారన్నారు. మల్కాజ్గిరి ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సమసమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని ఆయన అందించిన రాజ్యాంగంలోని అంశాలను అమలయేలా చూడాలని అన్నారు. ఈరోజు జిల్లా స్థాయిలో మల్కాజ్గిరి నియోజకవర్గం లో అంబేద్కర్ జయంతి వేడుకలు జరుపుకోవాలని ఎంతో హర్షనీయమన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలకు వెనుకబడిన వారికి అందించే పథకాలపై ప్రజలలో ప్రాచుర్యం కల్పించి వారికి లబ్ధి చేకూరేలా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో టి ఎస్ ఎస్ కళాకారులు ఆలపించిన అంబేద్కర్ పాటలు ఆహుతులను ఎంతగానో అలరించాయి. అనంతరం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా షెడ్యూల్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కులాంతర వివాహాలు చేసుకున్న జంటలకు ప్రభుత్వం అందించే ప్రోత్సాహక చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. దళితుల అభ్యున్నతికి కృషి చేసిన వారికి దళిత రత్న అవార్డులు ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలోడిసిపి కోటిరెడ్డి, కార్పొరేటర్లు సవిత అనిల్, జితేందర్ నాథ్, శాంతి శ్రీనివాస్ రెడ్డి, ప్రేమ్ కుమార్, ఆర్డిఓ శ్యాం ప్రసాద్, డి ఎస్ డబ్ల్యూ వినోద్, ఏఎస్డబ్ల్యు పాండు, ఎమ్మార్వో రాములు, కుల సంఘాల నేతలు, వెంకటేశ్వర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

## మున్సిపల్ కార్యాలయంలో అంబేద్కర్ జయంతి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 14:** మందమర్రి మున్సిపల్ కార్యాలయం లో అంబేద్కర్ 134 వ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా జరిపారు. ముందుగా అంబేద్కర్ చిత్ర పటానికి కి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ తుంగపిండి రాజలింగు మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని రచించడంలో ప్రధాన పాత్ర వహించారనీ అణగారిన వర్గాల (దళితుల) హక్కుల కోసం పోరాడరాన్నారు. సమానత్వం, స్వాతంత్ర్యం, బహుళత్వం వంటి విలువల్ని భారత రాజ్యాంగంలో ప్రతిఫలింపజేశారాన్నారు. దేశానికి చేసిన సేవల వల్ల ఆయనను "భారత రాజ్యాంగ శిల్పి"గా అభివర్ణిస్తారని కొనియాడారు. ఈ కార్యాక్రమములో పి.కృష్ణ ప్రసాద్, రెవెన్యూ అధికారి, శ్యామ్ సుందర్, సానిటరీ ఇన్స్పెక్టర్, బి. శ్రీనివాస్, సీనియర్ అసిస్టెంట్, ఈ. వసంత్, జూనియర్ అసిస్టెంట్, వినయ్ సామ్యూల్, జూనియర్ అసిస్టెంట్, రాజన్న, భిక్షపతి, లింగయ్య వార్డు ఆఫీసర్లు ఏ. రఘు రామ్, ఐ/సి. టి. ఎం.సి పబ్లిక్ హెల్త్ వర్కర్ రాజశేఖర్, భాను, సిస్టం అసిస్టెంట్ వి. ప్రభాకర్, మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పేలుడు ఘటన విషాదకరం

విశాఖపట్నం అనకాపల్లి జిల్లా కోటవురట్లమండలం కైలాసపట్నం లోని బాణాసంచా పరిశ్రమలో పేలుడు ఘటనపై సమగ్ర విచారణ జరుపు తామని హోంమంత్రి వంగలపూడి అనిత వెల్లడించారు.ప్రమా ద ఘటనలో ఎనిమిది మంది మృతి చెందడం తీవ్ర విషాదకరమని ఆమె పేర్కొన్నారు. మృతుల కుటుంబా లకు ప్రగాఢ సానుభూతిని తెలియ జేశారు. మృతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం పరిహా రం ప్రకటిం చినట్లు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. అగ్నిప్రమాదంలో మరణించిన ఒక్కొక్కరికీ 15లక్షలు చొప్పున ఆయా కుటుంబాలకు పరిహా రంగా అందించను న్నట్లు హోంమంత్రి అనిత ప్రకటించారు. ఈ ఘటనపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కూడా స్పందించిన ట్లు హోం మంత్రి స్పష్టం చేశారు. ప్రమాద బాధితులకు కేంద్రం మరణించిన ఒక్కొ క్కరికీ 2 లక్షలు ఎక్స్గ్రేషియా ప్రకటించి నట్లు స్పష్టం చేశారు.

## మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలి : మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి




**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఏప్రిల్ 14:** మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కాంగ్రెస్ పార్టీ జాయింట్ సెక్రటరీ, మాజీ సైనికుడు సంతోష్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దుద్దిళ్ల శ్రీపాదరావు వర్ధంతిని నాచారం లో ఘనంగా నిర్వహించారు. సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్గా, పలుమార్లు ఎమ్మెల్యేగా పనిచేసి అన్నివర్గాల ప్రజలకు ఎనలేని సేవలు చేసి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. సంతోష్ రెడ్డి మాట్లాడుతూ ఆయన సేవలకు గుర్తుగా ట్యాంక్ బండ్ పై విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కృష్ణా రెడ్డి, రాజా రెడ్డి, మహేష్ యాదవ్, బొల్లం నరేష్, నూతలకంటి రాజు, రమాకాంత్ లోకే, లోకేందర్ రెడ్డి, కొండల్ రెడ్డి, కిషోర్ కుమార్, తన్నీరు రాకేష్, సునీల్ రెడ్డి, క్రాంతి కిషోర్, బాలు యాదవ్ మరియు ఎస్.ఎస్.ఎస్ యువసేన సభ్యులు విజయ్ కుమార్ సింగ్,శ్రీధర్ జాదవ్, కర్ణాకర్, శ్రీకాంత్, అక్షంత్, వాలి, కమల్, సెబాస్టియన్, జెస్సీ, వహీద్, బ్లీసీన్, నాసిర్, అలోక్, సాథ్విక్ రెడ్డి తదితరులు పాల్గొనడం జరిగింది.



## మున్సిపల్ ఎన్నికలు జరిపించేలా చూడాలని

### అంబేద్కర్ కు వినతి పత్రం



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 14:** రాజ్యాంగం రూపొందించిఎస్సీ, ఎస్టీ, బీసీ లకు రాజ్యాంగ ఫలాలు, హక్కులను అందించిన అంబేద్కర్ అదే రాజ్యాంగం స్ఫూర్తితో పాలకుల కర్తవ్యం గుర్తుచేస్తూ మందమర్రి లో మున్సిపల్ ఎన్నికలు జరిపించేందుకు కృషి చేయాలని కోరుతూ, మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. సోమవారం జయంతి సందర్భంగా మందమర్రిలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మందమర్రి మున్సిపల్ ఎన్నికల సాధన కమిటీ జేఏసీ నాయకులు మాట్లాడుతూ 30 ఏళ్లుగా ఎన్నికలు జరగకపోవడంతో అభివృద్ధి కుంటుపడుతుందని, ప్రజా సమస్యలు ఎవరికి చెప్పుకోవాలో తెలియక కాలనీవాసులు ఇబ్బంది పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో చాలామంది ఇక్కడి నుంచి వలస పోతున్నారని వాపోయారు. ఎన్నికలు జరుగుతే పాలకవర్గం ఉండి అభివృద్ధితో పాటు నాయకత్వం కూడా పెంపొందుతుందని అన్నారు.

## వేములవాడ పట్టణంలో నూతన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలో 30 లక్షల రూపాయలతో అంబేద్కర్ చౌరస్తా సుందరీకరణలో భాగంగా, నూతన అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ముఖ్యఅతిథిగా హాజరై ఆవిష్కరించిన వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, మహేష్ బి గీతే, గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి.

ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ అంబేద్కర్ జయంతి సందర్భంగా వేములవాడ పట్టణంలో అంబేద్కర్ చౌరస్తాలో ప్రభుత్వ పక్షాన కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేసుకోవడం జరిగిందని తెలిపారు.

నేడు ఆ మహనీయుడు జయంతి వేడుకల్లో పాల్గొనడం అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. నేటి యువత అంబేద్కర్ ఆలోచన విధానాన్ని ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. అంబేద్కర్ చౌరస్తా వద్ద కొత్త శోభసంతరించుకునేలా 30 లక్షల రూపాయలతో కూడలి అభివృద్ధి చేయడం జరిగిందని పేర్కొన్నారు. కూడలి అభివృద్ధికి జిల్లా కలెక్టర్ తో మాట్లాడి ప్రత్యేక చొరవ తీసుకొని నేడు కూడలి అభివృద్ధి చేయడం జరిగిందన్నారు.

ఒక బీసీ బిడ్డగా ఎవరు అడగకుండా నేను కాంస్య విగ్రహాన్ని అంబేద్కర్ గారిని స్ఫూర్తి గాతీసుకొని ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతుందన్నారు. ఆనాడు అంబేద్కర్ బడుగు వర్గాల అభ్యున్నతికి ఎంతో తోడ్పాటు అందించారని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం అంబేద్కర్ ఆలోచన విధానాన్ని అమలు చేస్తూ ముందుకు పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ బిల్లును శాసనసభలో ఆమోదం తెలపడం జరిగిందని తెలిపారు. 30 సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న ఎస్సీ వర్గీకరణను అమలుచేయడం జరిగిందన్నారు. అంబేద్కర్ జయంతి సందర్భంగా ఎస్సీ వర్గీకరణ అమలు చేయబోతున్నమని తెలిపారు. వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో అంబేద్కర్ భవన నిర్మాణానికి ఎకరం భూమి సేకరణకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. రాజకీయాలకతీతంగా వేములవాడను అభివృద్ధి చేయడానికి ముందు ఉంటానని పేర్కొన్నారు. రాజన్న ఆలయ అభివృద్ధికి గత బడ్జెట్లో 50 కోట్ల రూపాయలు, మొన్నటి బడ్జెట్లో 100 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని తెలిపారు. రాజన్న ఆలయ అన్నదాన సత్రం కు 35 కోట్లతో నిర్మాణం కోసం టెండర్లు పూర్తి చేశామన్నారు. వేములవాడ పట్టణ అభివృద్ధి, రాజన్న ఆలయ అభివృద్ధి రెండు కళ్ళల ముందుకు పోతున్నాం అన్నారు. ఆగమశాస్త్రం ప్రకారం రాజన్న ఆలయ అభివృద్ధి జరుగుతుందని తెలిపారు.

శృంగేరి పీఠాధిపతి, బ్రాహ్మణుల నుండి సూచనలు తీసుకొని ముందుకు పోతున్నాం అన్నారు. రాజన్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా భీమేశ్వర ఆలయంలో దర్శనాల కు ఏర్పాటు చేస్తున్నామన్నారు. రాజన్నకు ప్రతిరోజు జరిగే ప్రతి పూజలు యధావిధిగా జరుగుతాయి అని తెలిపారు.

వేములవాడ పట్టణంలో త్వరలోనే రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం కానున్నాయని ఈ సందర్భంగా తెలిపారు. రెండో బైపాస్ రోడ్డులో 80 లక్షల రూపాయలతో కూరగాయల మార్కెట్ సముదాయం నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.

అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కరణ చేయడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నానని తెలిపారు. రాబోవు రోజుల్లో వేములవాడ నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తూ ముందుకు వెళ్తామని తెలిపారు.

# వేములవాడ మున్సిపల్ కైవసమే లక్ష్యంగా బిజెపి పార్టీ పనిచేస్తుంది.

## సుభాష్ నగర్ లో పార్టీ కార్యాలయం ప్రారంభం.

## వేములవాడ పట్టణ బిజెపి అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో ప్రతి వార్డులో భారతీయ జనతా పార్టీ కార్యాలయాల ప్రారంభోత్సవాలలో భాగంగా పట్టణంలోని సుభాష్ నగర్ లో 8,9,22,23,24,28 వార్డులకు సంబంధించిన బీజేపీ పార్టీ కార్యాలయాన్ని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ మాజీ అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మరియు పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా పట్టణ అధ్యక్షుడు రాపల్లి శ్రీధర్ మాట్లాడుతూ వాడవాడలా పార్టీ కార్యాలయాలను ప్రారంభం చేసి జండా కార్యక్రమాలు నిర్వహించుకుని మున్సిపల్ ఎన్నికలలో బిజెపి పార్టీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియజేశారు. బిజెపి మాజీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు ప్రతాప రామకృష్ణ మాట్లాడుతూ ఈరోజు అంబేద్కర్ లాంటి మహానీయుడైనటువంటి ఆయన జయంతి రోజున వేములవాడ పట్టణంలో భారతీయ జనతా పార్టీ కార్యాలయం ప్రారంభించడం ఆనందదాయకంగా ఉంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, స్టేట్ కౌన్సిల్ నెంబర్ కృష్ణస్వామి, జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు సంటి మహేష్, పట్టణ ఉపాధ్యక్షులు,పట్టణ కార్యదర్శులు, పూర్తిస్థాయి పట్టణ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది.

# వేములవాడలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** సోమవారం రోజున వేములవాడ పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాజన్న ఆలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏనుగు మనోహర్ రెడ్డి మాట్లాడుతూ నవభారత రాజ్యాంగ నిర్మాత, పేద,బడుగు, బలహీన,వర్గాల, ఆశాజ్యోతి ఈ దేశానికి రాజ్యాంగం అందించిన మహనీయుడు, ప్రపంచ దేశాలు సైతం గర్వించదగ్గ నాయకుడు అని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఏనుగు మనోహర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థకపు మాధవి - రాజు, వేములవాడ మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు సిరిగిరి చందు, మారం కుమార్, గోలి మహేష్, నాయకులు శ్రీకాంత్, వేములవాడ పట్టణ నాయకులు, ప్రముఖులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జీవిత చరిత్ర నేటి తరానికి స్ఫూర్తిదాయకం.

## అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళి.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండా రవి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జీవిత చరిత్ర ఎంతో స్ఫూర్తిదాయకరమని వేములవాడ బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుండ రవి అన్నారు. సోమవారం రోజున వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాదులు అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గుండా రవి మాట్లాడుతూ నేడు దేశంలో స్వేచ్ఛ, సమానత్వం, పరిపాలన తదితర విధానాలు అంబేద్కర్ కృషి ఫలితమేనని ఆయన అన్నారు. దేశ స్వాతంత్రోద్యమంలో ఉద్యమకారుడుగా, న్యాయవాదిగా, కేంద్ర మంత్రిగా ఎన్నో గొప్ప పదవులు చేపట్టడంతో పాటు రాజ్యాంగ నిర్మాణంలో కీలక వ్యక్తిగా, బడుగు, బలహీన,వర్గాలకు ఎంతో మేలు చేసిన గొప్ప వ్యక్తి అని, అంబేద్కర్ చూపిన బాటలో నడిచే ఆయన ఆశయాలను కొనసాగించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం అని, ఆయన సేవలను కొనియాడారు.

25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న న్యాయవాదులకు సన్మానం.

వేములవాడ కోర్టు బార్ అసోసియేషన్లో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సీనియర్ న్యాయవాదులను అంబేద్కర్ జయంతి సందర్భంగా శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా బార్ అధ్యక్షులుగా పని చేసి అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేసిన మాజీ అధ్యక్షులను శాలువలతో సన్మానించడం జరిగింది. అనంతరం కోర్టు కాంపౌండ్ లో పండ్ల మొక్కను నాటడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఏజీపీలు బొడ్డు ప్రశాంత్ కుమార్, పుప్పాల భాను కృష్ణ, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణ రెడ్డి, న్యాయవాదులు నాగుల సత్యనారాయణ, నేరెళ్ల తిరుమల గౌడ్, రేగుల దేవేందర్, పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, గుడిసె సదానందం, పెంట రాజు, విద్యాసాగర్ రావు, కిషోర్ రావు, జంగం అంజయ్య, మాదాసు దేవయ్య, పార్లపల్లి అంజయ్య, గొంటి శంకర్, నగుబోతు విష్ణుకుమార్, బొజ్జ మహేందర్, బొడ్డు దేవయ్య, రాజశేఖర్ రెడ్డి, వంగల కర్ణ, బీమా మహేష్ బాబు, గుడిపల్లి మహేష్, పిల్లి నాగేంద్రబాబు, ఉల్లందుల అనిల్, మారు ముఖం అనిల్, కనపర్తి రాజశేఖర్, మైల న్యాయవాదులు జక్కుల పద్మ, బూర సరిత, పావని, మమత, నైమా నా సారి తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి

## -దళితులంతా ఐక్యంగా పోరాడాలి

## చెన్నూరు ఎమ్మెల్యే డాక్టర్ గడ్డం వివేక్ వెంకటస్వామి



**ప్రజాబలం చెన్నూరు నియోజకవర్గ రిపోర్టర్ ఏప్రిల్ 14:**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి పేర్కొన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకొని స్థానిక సింగరేణి పాఠశాల ముందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలవేసి నివాళులర్పించారు. పతాకావిష్కరణ చేసి కేక్ కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈరోజు ప్రతి ఒక్కరు గర్వంగా తల ఎత్తుకొని జీవిస్తున్నారంటే అది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పుణ్యమేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగ రచించి ఈ దేశానికి ఒక దిక్సూచిగా మారారని ఆయన అన్నా. ఇతర దేశాలు మన దేశ రాజ్యాంగాన్ని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగుతున్నాయన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆర్టికల్ 3 నీ రాజ్యాంగంలో పొందుపరచడం వల్లనే ఈరోజు తెలంగాణ రాష్ట్రం ఏర్పడిందన్నారు. దళితలంతా ఐక్యంగా ఉండాలని తమ హక్కుల కోసం పోరాడాలన్నారు. దళితులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించాలని సీఎం రేవంత్ రెడ్డినీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం సభ్యులు మొయ్య రాంబాబు, నెరువట్ల శ్రీనివాస్, నెరువట్ల దేవయ్య, కనకం రవి, వీరాస్వామి, ఉప్పులేటి నరేష్, దాసరి రాజనర్సు, దళిత సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రాజన్నను దర్శించుకున్న, తెలంగాణ, ఏపీ, రాజస్థాన్ హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ రాజరాజేశ్వర స్వామిని ఏపీ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఏ.హరిహరనంద శర్మ, రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎం. లక్ష్మణ్ లతో కలిసి తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎన్. తుకారాంజి శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని దర్శించుకున్నారు. రాజన్న ఆలయ సాంప్రదాయం ప్రకారం న్యాయమూర్తులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికినారు. స్వామి వారి కళ్యాణమండపంలో న్యాయమూర్తులకు ఆలయ ఈవో కే. వినోద్ రెడ్డి, శేష వస్త్రాలు కప్పి లడ్డు ప్రసాదాల అందజేశారు.

ఈ కార్యక్రమంలో సిరిసిల్ల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, వేములవాడ అర్బన్ తాసిల్దార్ కే. విజయ ప్రకాష్ రావు, ప్రోటోకాల్ ఏ ఈ ఓ జి. అశోక్ కుమార్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, మరియు ఆలయ సిబ్బంది, కోర్టు సిబ్బంది

## బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున వేములవాడ రూరల్ మండలం బి ఆర్ ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నమిలి గుండు పల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 134 వ జయంతి కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, స్వీట్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గడ్డం, హనుమాన్లు, టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రవీందర్ రెడ్డి, తాజా మాజీ సర్పంచులు లక్ష్మి - లక్ష్మణ్, తంపుల సుమన్, అంజి బాబు, స్థానిక నాయకులు మేక నరేష్, వంశీ రెడ్డి, బోడ పట్ల మల్లేశం, పొత్తూరు సురేష్, సాగర్, ధర్మేందర్, యశ్వంత్, అంబేద్కర్ సంగం అధ్యక్షులు ఎల్లయ్య, మహిళా సోదరీమణులు, యువకులు మరియు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొనడం జరిగింది.

## బిజెపి ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు.

## బిజెపి వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** సోమవారం రోజున భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ డాక్టర్ భీమ్రావు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను వేములవాడ రూరల్ మండలం బాలరాజు పల్లి, వెంకటం పల్లి గ్రామాలలో ఘనంగా నిర్వహించిన బిజెపి వేములవాడ రూరల్ మండలాధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమన్యాయం అందించాలని, మహోన్నతమైన ఆశయంతో భావి భారత రాజ్యాంగాన్ని రచించిన బాబాసాహెబ్ డాక్టర్ భీంరావు అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకోవడం జరిగింది. అంబేద్కర్ జన్మదినోత్సవములో భాగంగా నిన్నటి రోజున భారతీయ జనతా పార్టీ కార్యకర్తల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ శుద్ధి కార్యక్రమం నిర్వహించడం, ఈరోజు ఆయన విగ్రహానికి పూలమాల వేయడం జరిగింది. అంబేద్కర్ ఆశయ సాధన కోసం నేటి యువత కంకణ బద్ధులై నడవాలని ఆయన పిలుపునిచ్చారు. అంబేద్కర్ ను అడుగు అడుగున అవమానించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ను రెండు పర్యాయాలు లోకసభ ఎన్నికలలో ఓడించింది కాంగ్రెస్ పార్టీ అని, అంబేద్కర్ కు భారతరత్న అవార్డును ఇచ్చింది బిజెపి ప్రభుత్వం మే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గోపు ప్రవీణ్, మండల ఉపాధ్యక్షులు శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జక్కుల తిరుపతి, మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, మాజీ ఉపసర్పంచ్ తిరుపతి, మధు వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు, ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కు ఘన నివాళి



**ఖమ్మం ప్రతినిది ఏప్రిల్ 13 (ప్రజాబలం)**ఖమ్మం దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియుదరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ మాట్లాడుతూ మా కుమ్మరి ముద్దుబిడ్డ, మట్టిలో మాణిక్యం పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య గారు మా బాబాయి, నాకు ఊహ తెలిసిన అప్పటినుంచి మొక్కలు నాటాలి, మొక్కలు పెంచాలి, మొక్కలను సంరక్షించాలని, రామయ్య గారు ఎండాకాలం సమయంలో వృక్షాల నుంచి కిందపడిన విత్తనాలు సేకరించి వాటిని భద్రపరచి తొలకరి చినుకులు పడ్డప్పుడు కొండలు, గుట్టలు, లోయలు, నీటి సౌకర్యం ఉండే దగ్గర, సాగర్ కెనాల్ పక్కన విత్తనాలను వెదజల్లి, మొక్కల సంరక్షణకు పరితపించేవాడు. నిజమైన భూమి పుత్రుడు అని పర్యావరణ పరిరక్షణలో ఆయనది నిస్వార్థ సేవ అని, వృక్షో రక్షతి రక్షితః అనే నినాదాన్ని తన శరీరంలో భాగంగా చేసుకుని కోటికి పైగా మొక్కలను నాటి, ప్రపంచానికి పచ్చదనం యొక్క ప్రాధాన్యాన్ని చాటిచెప్పారు



వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ మాట్లాడుతూ మా బాబాయి డాక్టర్ దరిపల్లి రామయ్య ను అందరూ వనజీవి రామయ్య గా పిలుస్తూ ఉంటారు. మొక్కలు నాటడానికి చెట్ల సంరక్షణకు తన జీవితాన్ని దారబోసిన అసాధారణ ప్రకృతి ప్రేమికుడు, పచ్చని వనాల కోసం ఆరు దశాబ్దాల పాటు పరితపించిన మహనీయుడు తన ఇంటి పేరుని వనజీవిగా మార్చుకున్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డాక్టర్ దరిపల్లి రామయ్య అని అన్నారు మహాత్మా గాంధీ యూనివర్సిటీ ప్రవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాలల అసోసియేషన్ ఫైనాన్స్ సెక్రటరీ, శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు కోటి మొక్కలు నాటిన వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య కృషి స్ఫూర్తిదాయకమైంది. నేటి తరానికి ఆయన ఆదర్శప్రాయులు అని ప్రకృతి పర్యావరణం లేనిది మానవ మనుగడ లేదు అనే సిద్ధాంతాన్ని వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య గారు బలంగా నమ్మారు. ఒక వ్యక్తిగా మొక్కలు నాటడం ప్రారంభించి మొత్తంగా సమాజాన్ని ప్రభావితం చేశారు. తదనంతరం వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య పార్థివ దేహానికి ఖమ్మం జిల్లా పల్లెగూడెం రెడ్డిపల్లి పల్లె ప్రకృతి వనం వైకుంఠ దామం నందు అంతిమ వీడ్కోలు చేసి నివాళులు అర్పించి సంతాపం తెలియజేశారు. వారి భార్యా పిల్లలకు మనోధైర్యాన్ని నింపి ఎప్పుడూ మీకు తోడుగా ఉంటామని అన్నారు. ఆయనకు గుర్తుగా అతని సమాధి వద్ద ఒక మొక్కను నాటారు. వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య, ఈ లోకం విడిచి వెళ్లిన గాని అతని ఆత్మ ప్రతి మొక్కలోను ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రెయిన్ బో సంస్థ, హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు మాట్లాడుతూ వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య గారు ఎండాకాలంలో విత్తనాలు సేకరించి వానాకాలం తొలకరి నందు విత్తనాలు నాటుతూ వృక్ష సంపదలను పెంచారని అన్నారు. రిటైర్డ్ సింగరేణి ఎంప్లాయ్ మరియు ఖమ్మం జిల్లా కుమ్మరి సంఘం నాయకులు మల్లెల లక్ష్మీపతి, వనజీవి డాక్టర్ దరిపల్లి రామయ్య శిష్యులు వృక్ష ప్రేమికులు, స్వచ్ఛ ప్లాంట్ ఆర్గనైజేషన్ సెక్రటరీ సురేష్ గుప్తా తోపాటు వరంగల్ జిల్లా నుండి దేశం కోసం ప్రకాశ్, నిజామాబాద్ నుండి గ్రీన్ జనార్ధన్, నల్గొండ సిరిసిల్ల జిల్లా నుండి ప్రకృతి ప్రకాశ్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నుండి రాజశేఖర్ పాల్గొన్నారు

## ఏపీ హైకోర్టు జస్టిస్, రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్, తో కలిసి వచ్చి రాజన్నను దర్శించుకున్న తెలంగాణ హైకోర్టు జస్టిస్.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** దక్షిణ కాశీగా ప్రసిద్ధి పొందిన వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామిని ఆదివారం రోజున ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఏ. హరి హర నంద శర్మ, రాజస్థాన్ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎం. లక్ష్మణులతో కలిసి, రాజన్నను దర్శించుకునేందుకు వచ్చిన తెలంగాణ రాష్ట్ర హైకోర్టు జస్టిస్ ఎం.తుకారాంజి లకు సిరిసిల్ల జిల్లా జూనియర్ సివిల్ జడ్జి ప్రవీణ్, మరియు వేములవాడ జూనియర్ సివిల్ జడ్జి జ్యోతి కిరణ్మయి, రాజన్న ఆలయ ఈవో కె. వినోద్ రెడ్డి, వేములవాడ తాసిల్దార్ కే. విజయ ప్రకాష్ రావులు, పూల మొక్కలు అందజేసి ఆహ్వానించిన అనంతరం జిల్లా పోలీసు గార్డ్ ఆఫ్ ఆనర్ తో సత్కరించారు, సోమవారం ఉదయం స్వామివారిని దర్శించుకోనున్నారు.

ఆలయ ప్రోటోకాల్ ఏ ఈ ఓ అశోక్ కుమార్, ప్రోటోకాల్ పర్యవేక్షకులు శ్రీకాంత్ చార్యులు, మరియు ఆలయ సిబ్బంది, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



## మణికొండలో అంబేద్కర్ జయంతి సంబరాలు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 14 ఏప్రిల్ 2025** భారత రాజ్యాంగ సృష్టికర్త డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని ఆదివారం రోజున భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ నాయకులు కార్యకర్తలు శ్రేయోభి లాషుల తరపున స్థానిక మున్సిపాలిటీ పరిధిలో నెక్నంపూర్ లోనీ గవర్నమెంట్ పాఠశాల వద్ద జై భీం నినాదాలతో పండుగ వాతావరణాన్ని తలపించేలా వేడుకలను ఘనముగా మొదలుపెట్టి పుప్పలగూడ పరిధిలోనీ పైపులైన్ రోడ్డులో గల నరసింహ స్వామి ఆలయం ఎదురుగా, మణికొండ పరిధిలోని మర్రిచెట్టు కూడలి వద్ద, శివాజీ నగర్ కమ్యూనిటీ హాలు వద్ద, శివపురి కాలనీ కూడలిల వద్ద ఉత్సాహంతో నిర్వహించడం జరిగినదని భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ తెలియ జేసినారు.

# వేములవాడ లో వ్యక్తి దారుణ హత్య.

## భయభ్రాంతులకు గురైన పట్టణవాసులు. హంతకుల వీడియో వైరల్



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆదివారం రోజున వేములవాడ పట్టణంలో ఓ యువకుడు దారుణ హత్యకు గురి అయిన సంఘటన తీవ్ర కలకలం రేపింది. స్థానికుల కథనం మేరకు వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన శెట్టిపల్లి పరుశురాం (36) అనే వ్యక్తి గత కొన్ని సంవత్సరాలుగా వేములవాడ పట్టణంలో నివాసం ఉంటూ ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్నాడు. వేములవాడ పట్టణంలోని రెండవ బైపాస్ రోడ్డులో గల మహా లింగేశ్వర గార్డెన్ లో ఆదివారం సాయంత్రం మద్యం సేవించే సమయంలో వారి మధ్య విభేదాలు రావడంతో శెట్టిపల్లి పరశురాం ను గొడ్డన్లు, కత్తితో నరికి చంపినట్లు తెలుస్తుంది. హత్య జరిగినా అనంతరం నిందితులు మారనాయుధాలతో ఇంస్టాగ్రామ్ లో హెచ్చరిస్తూ పోస్ట్ చేయడంతో అట్టి వీడియో వైరల్ గా మారింది. మృతునికి భార్య, కుమార్తె, కుమారుడు ఉన్నారు. సంఘటన స్థలాన్ని వేములవాడ ఏ ఎస్ పి శేషాద్రిని రెడ్డి, వేములవాడ పట్టణ సిఐ వీరప్రసాద్ క్షేత్రస్థాయిలో పరిశీలించి, డాగ్ స్కాడ్ బృందంతో పోలీసులు ముమ్మరంగా తనిఖీలు చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి రాత్రి తరలించడం జరిగింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని అన్ని కోణాల్లో క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

# కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం.

## నూకలమర్రి, వట్టెంల, ఫాజుల్ నగర్ గ్రామాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** ఆదివారం రోజున వేములవాడ రూరల్ మండలం లో వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చే నూకలమర్రి, పట్టెంల, ఫాజుల్ నగర్ గ్రామాలలో ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఐకెపి వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. రైతులు పండించిన పంటలకు మద్దతు ధర చెల్లిస్తూ కొనుగోలు చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళా తల్లులను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 50% కొనుగోలు కేంద్రాలను వారికి కేటాయించారని వెల్లడించారు. రైతులకు న్యాన్యమైన విద్యుత్, ఎరువులు, మేలైన వంగడాలను ప్రభుత్వం తరపున అందిస్తున్నామని పేర్కొన్నారు. రైతులకు ఏకకాలంలో రైతు ప్రయోజనాల కోసం 21 వేల కోట్ల మేర రైతు రుణమాఫీ చేయడం జరిగింది అని వెల్లడించారు. కొనుగోలు చేసిన ధాన్యం పంపిణీ చేయడం కోసం అదనంగా నూతన లారీ ఏజెన్సీ లకు ఇవ్వడం జరిగింది అని తెలిపారు.

సన్న వడ్లు పండించే రైతులను ప్రోత్సహించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతి క్వింటాల్కు అదనంగా 500 రూపాయలు ఇస్తున్నదని తెలిపారు. గతంలో వడగండ్ల వాన వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకుంది అని ఆయన పేర్కొన్నారు. పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాలలో అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు తగిన ఏర్పాట్లు చేయాలని, టార్పాలిన్ కవర్లు, గన్ని సంచులు, ఇతర సామాగ్రి అందుబాటులో ఉంచాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశించారు. రైతులు పండించిన పంట చివరి గింజ వరకు కొంటామని అని తెలిపారు.

ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట.

ప్రజా ప్రభుత్వంలో మహిళా తల్లులను కోటీశ్వరులు చేయడం కోసం హిందీలో మహిళా శక్తి పథకాన్ని అమలు చేస్తున్నట్లు చెప్పారు. రాజన్న సిరిసిల్ల జిల్లా పరిధిలో సుమారు 600 కోట్ల పైసలకు బ్యాంకు లింకేజీ ద్వారా రుణాలు మంజూరు చేయడం జరిగింది అన్నారు. రాష్ట్రంలో మొదటి విడతలో మహిళా సమైక్య సంఘాలకు బస్సులు మంజూరు చేస్తే వేములవాడ రూరల్ మండలం మహిళా సమాఖ్య కు 30 లక్షలతో బస్సు మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. మహిళలు ముందుకు వస్తే రైస్ మిల్లు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పిస్తామన్నారు. రాజీవ్ యువకిరణాల ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల రైతులు, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## హబ్సిగూడలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాబలం ప్రతినిధి ఉప్పల్ నియోజకవర్గం ఏప్రిల్ 14**హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. ఆర్థిక వేత్తగా, న్యాయ కోవిదునిగా, రాజనీతిజ్ఞునిగా ఆయన దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. అంటరానితనం, వివక్షలపై ఆయన చేసిన పోరాటం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ హబ్సిగూడ డివిజన్ సీనియర్ నాయకులు కరిపే అనిల్ కుమార్ వంజరి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. కంది శ్రవణ్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, ధర్మేందర్ నాయక్, చింతల బాబురావు, జిల్లా ఎస్టీ సెల్ నాయకులు గణేశ్ నాయక్, శివరాజ్, మురళీకృష్ణ ముదిరాజ్, రాజన్న, సోలమన్ బాబు, వాసు నాయక్, నర్సింగ్ రావు, జావేద్, సంపత్, లక్ష్మీనారాయణ, కృష్ణ, మల్లు నాయక్, సయ్యద్, సాయికిరణ్, సుమన్ నాయక్, జయరాజ్, సాయి, కలీం, అఖిల్, టీంకు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ప్రభుత్వ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలి లేదంటే ఉద్యమ బాటే

## టిజిఇజేఏసీ రాష్ట్ర సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు













**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 13 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా తెలంగాణ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ( %ు+జుజీూజ% ) కార్యవర్గ సమావేశం టీఎన్జీవోస్ భవన్లో జరిగింది ఖమ్మం జిల్లా వివిధ ఉద్యోగ సంఘాల నాయకులు ఈ సమావేశంలో పాల్గొన్నారు కార్యవర్గ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ భారత దేశంలో ఏ రాష్ట్రం లో కూడా 5 డి.ఎ లు పెండింగ్లో లేవని మన రాష్ట్ర చరిత్రలో కూడా ఇప్పటివరకు ఐదు డి.ఏలు పెండింగ్ లో ఉన్నట్లు ఎప్పుడు లేదని వెంటనే పెండింగ్ డి.ఎ లు విడుదల చేయాలని అన్నారు త్వరలోనే కేబినెట్ సబ్ కమిటీ జేఏసీ తో చర్చిస్తు%శీ%ది అని అన్నారు త్వరలోనే ఉద్యోగుల సదస్సు ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించి రాష్ట్రంలో రోల్ మోడల్ గా నిలవాలని అన్నారు ఈ కార్యక్రమంలో టిజిఇజేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు కన్వీనర్ కస్తాల సత్యనారాయణ కో-చైర్మన్ లు పిఆర్టియు జిల్లా అధ్యక్షులు యలమద్ది వెంకటేశ్వర్లు రాయల నరసింహారావు యూటీఎఫ్ సెక్రటరీ పారుపల్లి నాగేశ్వరరావు టిజిఇజేఏసీ రాష్ట్ర కో- చైర్మన్ దేవరకొండ సైదులు రెవెన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరి సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు మామునూరి రాజేష్ టి.పి.టి.ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ విజయ్, హెడ్మాస్టర్స్ అసోసియేషన్ సంఘ అధ్యక్షులు వీరస్వామిటిఎన్జీవోస్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ టిజిఓస్ జిల్లా కార్యదర్శి మోదుగు వేలాద్రి ఎంపీఓస్ అసోసియేషన్ మల్లెల రవీంద్ర ప్రసాద్ ఎస్జీపిఏటీ జిల్లా అధ్యక్షులు పరిస పుల్లయ్య పెన్షనర్స్ సంఘం ఎం.సుబ్బయ్య పి.పుల్లయ్య , డాక్టర్స్ అసోసియేషన్ డాక్టర్ బాబు రత్నాకర్, టి.పి.టిఎఫ్ టి. వెంగళరావు ఎస్.టి. ఎఫ్ జి .యాదగిరి, ఎస్టియు దొడ్డ వరప్రసాదరావు టి.జి. పి.ఆర్.టి యు మట్ట శ్రీనివాసరావు, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు బిక్కు, డ్రైవర్ల సంఘం అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, టీజీజెఎల్ఏ సెక్రటరీ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు ఎం వెంకటేశ్వర్లు ఎస్టిఎఫ్ జనరల్ సెక్రెటరీ ఎస్కే మన్సూర్, టి పి టి ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏవి నాగేశ్వరరావు, పంచాయతీ సెక్రెటరీ అసోసియేషన్ బి .తిరుపతిరావు ఎన్ రమేష్ గవర్నమెంట్ డ్రైవర్స్ అసోసియేషన్ ఎస్వీ ప్రసాద్ కే వేణుగోపాల్ ఐ.జి.ఎస్ రాజు అంగన్వాడి టీచర్స్ అసోసియేషన్ భవాని, పద్మ , రఘుపతి విజయ కుమారి మల్లేశ్వరి, నాగమణి, విజయలక్ష్మి,ఆశా వర్కర్స్ అసోసియేషన్ ఈ.కరుణ కే. రమణ పోలీస్ అసోసియేషన్ ఎం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు రాష్ట్ర జేఏసీ పిలుపుమేరకు ఏప్రిల్ ఒకటి నుండి జిల్లా స్థాయిలో జరిగే కార్యాచరణ మేరకు ఎమ్మెల్యేలకు వినతి పత్రాలు సమర్పించడం ఖమ్మం జిల్లాలో రాష్ట్ర జేఏసీ నాయకులును ఆహ్వానించి పెద్ద ఎత్తున ఉద్యోగుల సదస్సును ఈ నెలలో నిర్వహించాలని కార్యవర్గ సమావేశం తీర్మానించినది ప్రభుత్వం వెంటనే పెండింగ్ డీ.ఎ లు , పెండింగ్ బకాయిలు వెంటనే ఉద్యోగులకు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు ఖమ్మం జిల్లా తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ కార్యాచరణకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గెజిటెడ్ ఆఫీసర్స్, కార్మికులు, పెన్షనర్స్ మరియు కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది పూర్తి స్థాయిలో మద్దతునివ్వాలని ఖమ్మం జిల్లా జాయింట్ యాక్షన్ కమిటీ విజ్ఞప్తి చేస్తుంది

# పందెంవాగు దుర్వాసన భరించలేని ప్రజానీకం




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 14** ఏప్రిల్ 2025మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ తలపెట్టిన గుడ్ మార్నింగ్ మణికొండ పేరిట ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమంలో భాగంగా ది ట్రయల్స్ గేటెడ్ కమ్యూనిటీ మరియు పందెంవాగు పరిసర ప్రాంత నివాసస్థులను కలవడం జరిగింది. ఈ సందర్భంగా వారు ప్రస్తావించిన ప్రధాన సమస్యలలో ది ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ దగ్గర నుంచి నిక్నాంపూర్ చెరువు వరకు పారుతున్న పందెంవాగు నుంచి వస్తున్న దుర్వాసనతో ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నామని కావున వెంటనే అరికట్టడంతో పాటు గతంలో జి.హెచ్.ఎం.సి వారు తలపెట్టిన నాలాపై కాంక్రీట్ స్లాబ్ ను నిర్మించాలని కోరారు. పంచవటి కాలనీ రోడ్ నెంబర్ 10 లో ఉన్న సంగీత అపార్ట్మెంట్ ఎదురుగా ఉన్న ప్రాంతంలో పందెంవాగు పై ఒక చెక్ డ్యామ్ నిర్మించి మురుగు నీటిని షేక్పేట్ నాలాకు మళ్ళించాలని, దానితో పాటు షేక్పేట్ నాలను పూర్తి స్థాయిలో ప్రక్షాళన చేయాలని కోరడం జరిగినది. ది ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ ఎదురుగా నిర్మాణమైన రోడ్డుతో కూడిన బాక్స్ డ్రైన్ ప్రజల అవసరార్థం తక్షణమే అందుబాటులోకి తీసుకు రావాలని కోరడమైనది. ఈ ప్రాంతంలో ఇటీవల షాపింగ్ కాంప్లెక్స్ ఏర్పడిన కారణంగా తరచూ ట్రాఫిక్ సమస్య తలెత్తుతున్నదనీ కావున మణికొండ మున్సిపాలిటీ, జి.హెచ్.ఎం.సి మరియు సైబరాబాద్ ట్రాఫిక్ వారు సమన్వయంతో సమస్యలకు అతి త్వరగా పరిష్కారం చూపాలని భారత రాష్ట్ర సమితి మణికొండ అధ్యక్షుడు సీతారాం ధూళిపాళ, ఉపేందర్నాథ్ రెడ్డి, సంగం శ్రీకాంత్, కిరణ్ యాలాల, బుద్ధోలు బాబు, భాను చందర్, రామసుబ్బ రెడ్డి, సుమనళిని, చెరుకూరి బాలాజీ, శ్రీనివాస చారి, రమణ మూర్తి, తిరుపతి, గోపి సాగర్, సంతోష్ తది తరులు అధికారులను కోరడమైనది.



# అణగారిన వర్గాల సంక్షేమం కోసం అంబేద్కర్ చేసిన కృషి స్ఫూర్తిదాయకం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మల్లన్నగారి దుర్గారెడ్డి



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 14, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా,అందోల్ నియోజకవర్గం పరిధిలో గల పుల్కల్ మండలంలోని 134,వ, అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని మండలంలోని వివిధ గ్రామాలలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా పుల్కల్ మండలం ముదిమాణిక్యం గ్రామంలోని అంబేద్కర్ విగ్రహానికి 134,వ జయంతి సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లన్న గారి దుర్గారెడ్డి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సమాజంలోని అట్టడుగు స్థాయి సాధకారిత కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, చేసిన కృషి మనందరికీ నేటికీ స్ఫూర్తిదాయకమని అన్నారు, ఈ కార్యక్రమంలో గ్రామ అంబేద్కర్ సంఘం నాయకులు కార్యకర్తలు, గ్రామ యువజన సంఘాల నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు....

# మహనీయులను స్మరిస్తూ మాతృదేశానికి సేవ చేయడమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి:జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఐపిఎస్.



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ -14 (ప్రజాబలం ప్రతినిధి)**మహనీయులను స్మరిస్తూ మాతృదేశానికి సేవ చేయడమే వారికి మనం ఇచ్చే ఘన నివాళి అని , అంబేద్కర్ ఆశయాల దిశగా ప్రతి ఒక్కరు ముందుగు సాగాలన్నారు.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన బాబా సాహెబ్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గితే.ఈ సందర్భంగా మాట్లాడుతూ..



సామాజిక వివక్షను జయించి,అత్యున్నత విద్యను సాధించిన గొప్ప మేధావిగా ,భారత రాజ్యాంగం ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా ఉండడానికి కీలక పాత్ర పోషించిన వ్యక్తి భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని , బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతిగా,అన్ని వర్గాల ప్రజలకు సమాన్యాయం కల్పిస్తూ భారత దేశ అభివృద్ధికి , అభ్యున్నతికి కృషి చేసిన గొప్ప వ్యక్తి అని అభివర్ణించారు.అంబేద్కర్ జీవితం,బోధనల నుండి ప్రేరణ పొంది,ఆయన ఆశయల దిశగా నేటి యువత నడుం బిగించి ఆయనను ఆదర్శంగా స్ఫూర్తిగా తీసుకోని ముందుకు సాగాలని సూచించారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించిన కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ముత్తమాల ప్రసాద్



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** ఖమ్మం లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా త్రీ టౌన్ కె వి పి ఎస్ కమిటీ ఆధ్వర్యంలో భద్రయ్య అధ్యక్షతన సైదులు నేతృత్వంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతికి సేవ చేసిన సేవలను భారతదేశ అభివృద్ధిలో ఆయన సాధించిన ప్రగతిని సాధించవలసిన లక్ష్యాలను వివరించడం జరిగింది రాజ్యాంగం నిర్దేశించిన లక్ష్యాల సాధనలో అందరూ భాగస్వాములు కావాలని కోరారు

# అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్..సత్యం శ్రీరంగం.

**కూకట్పల్లి (ప్రజా బలం) ఏప్రిల్ 14:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న బాబాసాహెబ్ డా. బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గంలో పలు అంబేద్కర్ విగ్రహాలకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయ న్యాయనిపుణుడు, ఆర్థికవేత్త, రాజకీయవేత్త దళిత హక్కుల పోరాట యోధుడు నేటి స్వతంత్ర భారతదేశ నిర్మాణంలో ఆయన చేసిన లెక్కలేనన్నిసేవలను గౌరవించటానికి అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుంటామని అన్నారు. దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికత కోసం తన జీవితం చివరి వరకూ పోరాటం చేసిన మహనీయుడు డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ అని అన్నారు. అంబేద్కర్ తన జీవితంలో ఎక్కువ భాగాన్ని అణగారిన వర్గాల కోసం సాధికారత మరియు ఆందోళనలకు అంకితం చేశారని, దేశంలోని ప్రతీ పౌరుడికి స్వేచ్ఛ, సమానత్వం, మానవతా విలువలు నేర్పిన మహనీయుడని, స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా, రాజ్యాంగ పరిషత్తు సభ్యుడిగా అంబేద్కర్ విశేష శ్రమవహించి రాజ్యాంగం రచించటం భారత రాజ్యాంగ శిల్పిగా, ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా, మహామేధావిగా విఖ్యాతుడైన డా. అంబేద్కర్ భారతదేశ చరిత్రలో చిరస్మరణీయంగా నిలిచిన నాయకుడని అన్నారు. దేశం గర్వించేలా భారత రాజ్యాంగాన్ని రూపొందించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని కొనియాడారు. దేశవ్యాప్తంగా అనేక సంక్షేమ పథకాలు పేదల దరిచేరుతున్నాయంటే దానికి అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగమే ముఖ్య కారణామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లో నడవాలని పిలుపునిచ్చారు. బీజేపీ పార్టీ రాజ్యాంగ స్ఫూర్తిని దెబ్బతీస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తూ రాజకీయ మనుగడ కోసం విద్వేషాలను రెచ్చగొడుతుందని, మత రాజకీయాలను అడ్డుకోవడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యంమని, దేశాభివృద్ధిలో కాంగ్రెస్ పార్టీదే కీలక పాత్ర అని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర దళిత సంక్షేమ సంఘం అధ్యక్షులు అదిముల్ల రాము, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గీడిమెట్ల రమేష్, డివిజన్ ల అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మేకల రమేష్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తూము వినయ్, ఎల్లేష్ యాదవ్, రఘు నాథ్, నరసింహ యాదవ్, హేమంత్, శేఖర్ గజానంద్, మేకల నర్సింగ్ రావు, కృష్ణ వేణి, అనిల్, కట్టా నర్సింగ్ రావు, కలికోట శంకర్, రవి స్టీవెన్సన్, కర్కే నిఖిల్, టింకు, దళిత సంఘాల నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** ఖమ్మం అనగారిన వర్గాల ప్రజల బానిస సంకెళ్ళను తెంచి, దేశ ప్రజలకు,స్వేచ్ఛ సమానత్వం సౌభాతృత్వం మనుషులందరూ సమానులే అని, సమాన హక్కులు కల్పించిన మహనీయుడు, ప్రపంచ మేధావి రాజ్యాంగ నిర్మాత భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రి భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు దరిపల్లి అనంత రాములు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ కుమార్ తోపాటు, మహాత్మా గాంధీ యూనివర్సిటీ అసోసియేషన్ ఫైనల్ సెక్రటరీ శ్రీ సాయి కృప డిగ్రీ అండ్ పీజీ కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి ప్రవీణ్ కుమార్ రెయిన్బో సంస్థ హైదరాబాద్ ఆర్గనైజింగ్ సెక్రటరీ మల్లెల మాధవరావు వాత్సల్య గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్ భువనగిరి చైర్మన్ దరిపల్లి నవీన్ కుమార్ పాల్గొన్నారు

# డబుల్ రిజిస్ట్రేషన్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### అక్రమ నిర్మాణాలకు అనుమితిచ్చిన మున్సిపల్ అధికారులను సస్పెండ్ చేయాలి
### నాలుగేళ్లుగా ఫిర్యాదులు చేసిన పట్టించుకోని జిల్లా అధికారులు
### విలేకరుల సమావేశంలో సేవా అధ్యక్ష కార్యదర్శులు కొణిదెన మురళి, బి లక్ష్మారెడ్డి ఆవేదన





**ఖమ్మం ఏప్రిల్ 14 (ప్రజాబలం బ్యూరో)** ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామంలో టీఎన్జీవో హౌసింగ్ సొసైటీ కొనుగోలు చేసిన 55 ఎకరాల భూమిలో కొంత భాగాన్ని కొందరు అక్రమ పద్దతిలో నకిలీ పహాణి సృష్టించి డబుల్ రిజిస్ట్రేషన్ చేసినవారు, చేయించుకున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని బాధితులు 'స్మాల్ ఎంటిటైట్స్ వెల్ఫేర్ అసోసియేషన్' (సేవా) అధ్యక్ష, కార్యదర్శులు కొనిదెన మురళి, బి. లక్ష్మారెడ్డి లు ఆరోపించారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ... ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామ సర్వేనెంబర్ 138 నుండి 145, 159, 160 లలో 55 ఎకరాల భూమిని టీఎన్జీవోస్ హౌసింగ్ సొసైటీ వారు 1987 సంవత్సరంలో అట్టి భూమిని కొనుగోలు చేసి, ప్లాట్లుగా విభజించి ఉద్యోగులకు ఇవ్వడం కోసం రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. కాగా వీటిలో కొంత భాగాన్ని కొందరు వ్యక్తులు నకిలీ పహాణిలు సృష్టించి ఖమ్మం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ సహకారంతో 2018-19 సంవత్సరంలో అక్రమ పద్ధతిలో డబుల్ రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపించారు. నిబంధనలకు విరుద్ధంగా డబుల్ రిజిస్ట్రేషన్ చేయడం, దానికి ఖమ్మం కార్పొరేషన్ అధికారులు కూడా అక్రమ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వడం పిఎమ్ఎల్ఏ 2002 చట్టాన్ని ఉల్లంఘించిన అధికారులపై విచారణ చేసి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేసిన స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. భూ భారతి చట్టం వచ్చిన నేపథ్యంలో ఇప్పటికైనా జిల్లా అధికారులు విచారణ చేసి బాధితులకు న్యాయం చేయాలని కోరారు. 1987లో ఇంటి నిర్మాణం కోసం భూమిని కొనుగోలు చేసుకున్న కొందరు చిరుద్యోగులు నేడు ఆ భూమిలో సొంత ఇల్లు నిర్మించుకోలేని పరిస్థితిలో ఉన్నారు. పదవీ విరమణపొంది ఆర్థిక, శారీరక ఇబ్బందుల్లో ఉన్నారని, వారి పరిస్థితిని అర్థం చేసుకొని న్యాయం చేయాలని వారు కోరారు

# శ్రీవారిని దర్శించుకున్న అన్నా కొణిదల

తిరుమల కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామివారిని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సతీమణి శ్రీమతి అన్నా కొణిదల దర్శించుకున్నారు. సోమవారం వేకువజామున శ్రీవారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. దర్శన అనంతరం రంగనాయకుల మండపంలో అన్నా కొణిదలకు వేద పండితులు వేదాశీర్వచనం అందించగా, ఆలయ అధికారులు శ్రీవారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# బడుగు బలహీన వర్గాల వారి అభివృద్ధి కోసం జీవితాన్ని త్యాగం చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్

### పలుచోట్ల అంబేద్కర్ జయంతి కార్యక్రమాల్లో పాల్గొన్న మువ్వా రాంరెడ్డి మల్లిబాబు యాదవ్



**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 14 (ప్రజాబలం)** ఇల్లందు నియోజకవర్గం భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలు దేశ వ్యాప్తంగా ఘనంగా జరుగుతున్న నేపథ్యంలో సోమవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని అంబేద్కర్ సెంటర్, రాయ గూడెం బండిపాడు సాతాను గూడెం, పింజరమడుగు గ్రామాలలో ఘనంగా జరిగాయి. పలుచోట్ల జరిగిన ఈ కార్యక్రమాలలో తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ అభివృద్ధి చైర్మన్ మువ్వా విజయబాబు, తెలంగాణ రాష్ట్ర అగ్రిటెక్ కమిషన్ డైరెక్టర్ రాంరెడ్డి గోపాల్ రెడ్డి , డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్, పిఎసిఎస్ చైర్మన్, టిపిసిసి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14వ తారీఖున అట్టడుగు వర్గాలకు చెందిన నిరుపేద కుటుంబంలో జన్మించి, ఆనాటి బ్రిటిష్ వారు మత ఛాందసుల దుర్మార్గానికి అంటరాని వాడిగా వెలివేసినప్పటికీ దీక్షతో పట్టుదలతో దొంగ చాటుగా ఉండి, రాత్రిపూట వీధిలైట్లలో చదువుకొని, కొంతమంది దాతలు సహకారంతో ఇతర దేశాలకు వెళ్లి ఉన్నత చదువులు చదివి వచ్చి న్యాయవాదిగా, బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాటం చేయడం జరిగింది. జాతీయ కాంగ్రెస్ పార్టీలో చేరి స్వాతంత్ర ఉద్యమంలో పాల్గొని స్వతంత్ర భారతంలో తొలి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని, తర్వాత కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన అవకాశం మేరకు మన దేశానికి దిశా నిర్దేశం చేయడానికి రాజ్యాంగాన్ని రచించడానికి అవకాశం వచ్చింది. ఎన్నో రాజకీయ వేదికల మీద అట్టడుగు బడుగు బలహీన వర్గాల వారి దుస్థితిని గురించి అంటరానితనం గురించి అవమానాల గురించి, బలహీన వర్గాల వారి పై జరుగుతున్న అన్యాయాలను ప్రస్తావనకు తెచ్చి ఒకరకంగా బడుగు బలహీన వర్గాల తరఫున ఒక విప్లవవాదిగా, నిరంతరం కృషి చేసిన మహా వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని వక్తలు కొనియాడారు. ఈరోజు బడుగు బలహీన వర్గాల వారు అనుభవించే రిజర్వేషన్లు ఆ మహానుభావుడు పెట్టిన భిక్షాన్ని చెప్పుకోవాల్సిన అవసరం ఉన్నదని తెలిపారు. తాను రచించిన రాజ్యాంగాన్ని అనుసరించి ప్రపంచ దేశాలు కూడా అతని మార్గదర్శకం చేసుకుని రాజ్యాంగాలు తయారు చేయడం జరిగింది. ఈనాడు కొంతమంది రాజకీయ నాయకులు రాజ్యాంగాన్ని మార్చాలని కుట్రలు చేయటం చాలా దుర్మార్గమని ఆరోపించారు. ప్రపంచ మార్గదర్శకుడుగా కూడా ప్రసిద్ధి ఎక్కాడు. అలాంటి వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని వారి అడుగుజాడల్లో నడవల్సిందిగా పిలుపు నిచ్చారు.రాజ్యాంగ రచన కమిటీ అధ్యక్షుడు లాంటి పెద్ద అవకాశం కల్పించి, ఈనాటికీ బడుగు బలహీన వర్గాల వారి అభ్యున్నతకు పార్టీ కాంగ్రెస్ పార్టీ మాత్రమే కృషి చేస్తుందని వివరించారు. ఈరోజు నుండి ఎస్సీ వర్గీకరణ జరిపి భారతదేశంలోనే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నదని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గింజల నర్సిరెడ్డి, బానోత్ నరసింహ నాయక్, నీరుడు రమేష్, నీరుడు నరేష్, మోదుగు ఆనందరావు గుజ్జర్లపూడి రాంబాబు నల్లమోతు లక్ష్మయ్య, మోదుగు ప్రభాకర్ పుచ్చకాయల వెంకటేశ్వర్లు, దుగ్గిన్ని కృష్ణ, దమ్మాలపాటి సత్యం రాకేష్,శీలం పుల్లయ్య, భూక్య నాగేంద్రబాబు పాటిబండ్ల ప్రసాద్, గుగులోతు రవి, ఉబ్బని నాగార్జున యలమద్ది నరసింహారావు మామిళ్ల చిన్న నరసయ్య, నాగండ్ల పిచ్చయ్య, జక్కంపూడి వెంకటేశ్వర్లు, చల్ల మల్లయ్య, ఉబ్బని రాము ఉబ్బని ప్రసాదు పరిమిశెట్టి సాంబయ్య, చిన్నబోయిన సత్యం, వీరబాబు, కృష్ణ సత్తి చిట్టిబాబు గుండ్ల వెంకన్న బాబు గోలు వెంకట నరసయ్య తురక దాసు తురక రవి మరియు తదితరులు పాల్గొన్నారు



# అగ్నిమాపక వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ



**రాజన్న సిరిసిల్ల జిల్లా ,ఏప్రిల్ -14 (ప్రజాబలం ప్రతినిధి)**1944 ఏప్రిల్ 14 వ రోజున ముంబయి విక్టోరియా డాకయార్డ్ లో ఒక నౌక కు అగ్ని ప్రమాదం సంభవించి విధి నిర్వహణలో అసువులు బాసిన 66 మంది అగ్నిమాపక దళ సిబ్బంది స్మారకార్థం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు దేశవ్యాప్తంగా అగ్నిమాపక దళ వారోత్సవాలు నిర్వహించబడుచున్నవి. అదేవిధంగా అగ్ని ప్రమాదాలు జరగకుండా ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలు గురించి ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడం .ఏప్రిల్ 14 నుండి 20వ తేదీ వరకు వారం రోజులపాటు అగ్ని ప్రమాదాలు, వాటి నివారణ, నియంత్రణ చర్యల గురించి అవగాహన కార్యక్రమాలు వివిధ ప్రాంతాలలో నిర్వహించబడును ,ఈ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం. ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల ఎస్పీ మహేష్ బి గీతే గోడపత్రికలను ఆవిష్కరించారు ఇందులో అగ్నిమాపక కేంద్రం సిరిసిల్ల, ఎస్ఎఫ్ఓ ఎన్. నరేందర్ ,సిబ్బంది పాల్గొన్నారు.

# వేములవాడలో అంబేద్కర్ జయంతి సందర్భంగా అన్నదాన కార్యక్రమం.
# యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకోవాలి, జింక శ్రీధర్.



**వేములవాడ టౌన్,( ప్రజాబలం ),** వేములవాడ పట్టణంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పట్టణంలో బాబాసాహెబ్ కాంస్య విగ్రహాన్ని ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. అంబేద్కర్ జయంతి సందర్భంగా బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో పట్టణ ఎస్ఐ జిల్లాల రమేష్ చేతుల మీదుగా అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా బహుజనసేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ అధ్యక్షులు జింక శ్రీధర్ మాట్లాడుతూ భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రపంచ మేధావిగా ప్రపంచంలోని ప్రతి దేశంలో ఆయన జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం భారతీయులుగా మనమందరం గర్వించదగ్గ విషయమని అన్నారు. అణిచివేయబడుతున్న వర్గంలో జన్మించిన ఆణిముత్యం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన కొనియాడుతూ దేశంలో ఉన్న అసమానతలను తొలగించా లనే లక్ష్యంగా, సామాజిక సమానత్వం కోసం తన జీవితకాలం పోరాడి దేశ ప్రజలకు ఎన్నో రకాల హక్కులు కల్పించారని అన్నారు. దేశ ప్రజలకు భారత రాజ్యాంగం రక్షణ కవచమని అన్నారు. ఈ కార్యక్రమంలో మూలే కిషోర్, గుడిసె మనోజ్, గుండ థామస్, ఆవు నూరి ప్రభాకర్, జింక శ్రీకాంత్, నే దూరి రాజు, ఆలువల రాము, కన్నం కిషన్, నేదురి శ్రీకాంత్, పొత్తూరు మనోహర్, జింక బాలయ్య, అల్వాల లచ్చయ్య, కొట్టపల్లి రాజు, లక్కేసాగర్, గుడిసె అరుణ్, తిరుపతి, మేకల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com